بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ   نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ   وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

సంపాదకులు: సయ్యద్ రసూల్ నియాజ్

ఉపసంపాదకులు: ముహమ్మద్ అక్బర్

# బదర్
తెలుగు వార పత్రిక

Weekly BADAR Qadian Telugu

సంపుటి 5

సంచిక 29

వార్షిక చందా 500/-రూ॥

www.akhbarbadrqadian.in

**16 జులై 2020, 24 జుల్ ఖాయిదా 1441, హి.ఖ 16 వఫా 1399, హి.శ.**

## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగా యున్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి ఆయురారోగ్యముల కొరకు, ఉన్నత ఆశయ సాధనాల కొరకు, వారి ప్రత్యేక రక్షణ కొరకు దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా హుజూర్ ను అనుక్షణం రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! (ఆమీన్).

اَللّٰھُمَّ اَیِّدۡ اِمَامَنَا بِرُوۡحِ الۡقُدُسِ
وَبَارِکۡ لَنَا فِیۡ عُمُرِہٖ وَاَمۡرِہٖ

## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

اِنَّمَا التَّوۡبَۃُ عَلَی اللّٰہِ لِلَّذِیۡنَ یَعۡمَلُوۡنَ السُّوۡٓءَ بِجَہَالَۃٍ ثُمَّ یَتُوۡبُوۡنَ مِنۡ قَرِیۡبٍ فَاُولٰٓئِکَ یَتُوۡبُ اللّٰہُ عَلَیۡہِمۡ ؕ وَکَانَ اللّٰہُ عَلِیۡمًا حَکِیۡمًا ○ (النساء:18)

" తెలియక పాపము చేసి వెంటనే పశ్చత్తాప పడువారిని అల్లాహ్ నిశ్చయముగా అంగీకరించును. ఇట్టి వారి ఎడనే అల్లాహ్ కనికరము చూపును. అల్లాహ్ సర్వజ్ఞుడు, వివేకవంతుడు." (నిసా: 18).

**మీరు స్థిరత్వపు సాధన కొరకు ప్రయత్నాలు చేయండి. కృషితో దానిని సాధించండి. ఎందుకనగా అది మానవున్ని దుఆలు ఆమోదించు స్థాయికి చేర్చుతుంది. కావున కృషితో ఆస్థాయిని చేరుకొనుటకు ప్రయత్నించుము.**

**క్రైస్తవ విపత్తు చాలా భయంకరంగా వ్యాపించింది. ఇస్లాం ఎంత గొప్ప ధర్మమనగా, ఒకవేళ ఏ ఒక్కరైన ఇస్లాంను వీడినచో ఒక విధమైన ప్రళయం సంభవించేది. కాని ఇప్పుడు చూడండి. ఇస్లాం వీడు వారి సంఖ్య లక్షలకు చేరుకుంది. ఎంతటి విచారకరం.**

**ఉపదేశము: హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం**

### స్థిరత్వమే మానవుని పేరు ప్రతిష్టలు:

ఉదాహరణకు బూతద్దముపు భాగాలను వేరు చేసి వాటిని వాటి ఉండ వలసిన స్థానాల నుండి తీసివేసి ఇతర స్థానాలలో అమర్చినచో అవి పని చేయవు. వాస్తవానికి వజ్హు షైఇ ఫి మహల్లిహీకి మరో పేరే స్థిరత్వం. లేదా ఇతర నిర్వచనాల దృష్ట్య చూసినచో ప్రకృతి సిద్ధమైన స్థానమును కూడ స్థిరత్వమని పేర్కొన వచ్చును. ఎప్పటి వరకైతే మానవుని రూపకల్పనను సరిగ్గా అదే విధముగా ఉండనివ్వనిచో దానిని దాని అసలైన స్థితిలో ఉండ కుండా చేసినచో ఆ వ్యక్తిత్వం తనలో ఎలాంటి అద్భుతాలను సృష్టించ జాలదు. దుఆ విధానము కూడ ఇలాగే ఉంటుంది. రెండు వైభవోపేతమైన నామములు మమేకమైయ్యాయి. ఇవి కేవలం అల్లాహ్ కొరకే ప్రత్యేకించ బడాలి. అంతే గాని ఇతరులకు సూచన ప్రాయంగా కూడ ప్రత్యేకించ బడకూడదు. ఆ ఇతరులు మానవుని ఆలోచనలైన కావచ్చును. ఈ స్థితి ఏర్పర్చుకున్నపుడు ఉద్ఊని అస్తజిబ్లకుం (మోమిన్:61) యొక్క ఆస్వాదం లభించును. కావున నేను కోరునదేమనగా మీరు స్థిరత్వపు సాధన కొరకు ప్రయత్నాలు చేయండి. కృషితో దానిని సాధించండి. ఎందుకనగా అది మానవున్ని దుఆలు ఆమోదించు స్థాయికి చేర్చుతుంది. కావున కృషితో ఆస్థాయిని చేరుకొనుటకు ప్రయత్నించుము. నేడు అనేక మంది ప్రజలు ప్రపంచములో ఉన్నారు. వారికి దుఆల ఆమోదపు స్థాయియే లభించలేదు. కాని మరల నేను తెల్పునదేమనగా, విచారకరమైన విషయమేమనగా, వారు స్థిరత్వమును పొందనంత వరకు దుఆల ఆమోద అభిరుచిని ఎలా పొందగలరు. దుఆల ఆమోదపు సంకేతము మనం ఈ ప్రపంచములోనే పొందుతాము. స్థిరత్వము తరువాత మానవుని మనస్సులో ఒక ప్రశాంతతను పొందుతుంది. ఏ విధముగా చూసిన కూడ బాహ్యాముగా అపజయము, అసంతృప్తి అనే ఆలోచనలు మనస్సులో కలుగవు. కాని దుఆ వాస్తవికత నుండి అవగాహన రహితముగా ఉన్నచో చిన్న చిన్న అపజయాలు కూడ ఒక అగ్ని గుండములా తయారై చుట్టు ముట్టినట్లు హృదయంపై భారం పడుతుంది. భయాందోళనలకు గురి చేసి మానవున్ని కలవర పెడుతుంది. ఈ స్థితని గూర్చి ఈ సూక్తి సూచించబడింది. నారుల్లాహి ముఖదతు- అల్లతి తత్తలిఉ అలల్ అఫ్ఇదతి (హమజ: 7,8) పైగా హదీస్ షరీఫ్ ద్వారా తెలియు విషయమేమనగా, అధిక ఉష్ణోగ్రతలు కూడ నరకపు అగ్నికి ఒక ఉదాహరణ.

### పద్నాల్గవ శతాబ్ధపు ముజద్దిద్ పేరు:

ఇట్లు తెల్పిరి: క్రైస్తవుల విపత్తు విపత్తులన్నింటికే మూలం వంటిది. అందుకే పద్నాల్గవ శతాబ్ధపు ముజద్దిద్ పేరు సిలువను విరగగొట్టు వాడు అని పేర్కొనడం జరిగింది. అలా ఆ గుర్తులన్ని వారికి సరిగ్గా సరిపోయినవి. అందుకే పద్నాల్గవ శతాబ్ధపు ముజద్దిద్ పేరు మసీహ్ మౌవూద్ అని నామకరణం చేయడమైనది. ఎందుకనగా హదీస్ ద్వారా మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం కార్యము సిలువను విరగగొట్టడమే అని నిరూపితమైంది. కావున ఇకపై మన వ్యతిరకులు కూడ పద్నాల్గవ శతాబ్ధపు ముజద్దిద్ పేరు సిలువను విరగొట్టు వాడనియే అంగీకరించవలెయును. ఎందుకనగా వారి ముందు ఈ ఒక్క కారణం గలదు. అలాంటపుడు మసీహ్ మౌవూద్ గారే పద్నాల్గవ శతబ్దానికి ముజద్దిద్ కాదని తిరస్కరించుటకు వారి వద్ద ఎలాంటి కారణాలు లేవు. సత్యాన్వేషకుల వైపు మా దృష్టి గలదు. కాని సత్యాన్వేషన చేయనివారు, స్వభావాలు మందగించిన వారు మా నుండి ఎలాంటి ప్రయోజనాన్ని పొందగలరు?. ఈర్ష్య పడని వ్యక్తుల కొరకే మార్గదర్శకం తెరువబడుతుందని గుర్తుంచుకోండి. ప్రయత్నాలు చేయన్నివారు ఎలాంటి ప్రయోజనంను పొందలేరు. కావున మార్గదర్శనం పొందాలని ఆశించువారు అర్థం చేసుకోవలసిన దేమనగా, నేటి పరిస్థితులలో పద్నాల్గవ శతాబ్ధపు ముజద్దిద్ ముఖ్య కార్యమేమనగా, సిలువను విరగగొట్టడం. ఎందుకనగా క్రైస్తవ విపత్తు చాలా భయంకరంగా వ్యాపించింది. ఇస్లాం ఎంత గొప్ప ధర్మమనగా, ఒకవేళ ఏ ఒక్కరైన ఇస్లాంను వీడినచో ఒక విధమైన ప్రళయం సంభవించేది. కాని ఇప్పుడు చూడండి. ఇస్లాం వీడు వారి సంఖ్య లక్షలకు చేరుకుంది. ఎంతటి విచారకరం. ముసల్మానుల గృహాలలో జన్మించిన వారు కూడ నేడు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వంటి సంపూర్ణ మానవత్వం కల్గిన మరియు వారి పవిత్రతకు ఉదాహరణ మరొక్కరు ఈ ప్రపంచములోనే లేకున్నప్పటికి మనస్సును బాధించునట్టి రకరకాల నిందలు వేస్తూ, అమాయకత్వానికే నాయకులైనటు వంటి ఆ ప్రవక్తను దూషిస్తూ ఆ క్రైస్తవుల వైపు నుండి కోట్లాది పుస్తకాలను ప్రచురిస్తున్నారు. ఇవియే గాకుండా దిన పత్రికలు, వార పత్రికలు , సంచికలు ఈ ఉద్దేశం కొరకు ప్రచురించ బడుతున్నాయి. ఇలాంటి పరిస్థితులలో దేవుడు ఒక్క ముజద్దిన్ కూడ పంపించడా?. ఒకవేళ ఆ ముజద్దిద్ వచ్చినచో అతడు ఏ పని చేయునో దేవుని కొరకు మీరే ఆలోచించి చెప్పండి. అతడు చేతులు ఎత్తాలా? వద్దా? లేకా ఆమీన్ గట్టిగా పలకాలా? వద్దా? అని విషయంలో తీర్పునిచ్చునా?.

జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోపరైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

# జుమా ప్రసంగము

నేడు నేను ప్రస్తావించనున్న అనుచరులలో ఒకరి పేరు హజ్రత్ సయీద్ బిన్ జైద్ రజి. హజ్రత్ సయీద్ రజి తండ్రి పేరు జైద్ బిన్ అమ్రూ కాగా వారి తల్లి పేరు ఫాతిమా బిన్తె బ'జత్. వీరు అదీ బిన్ కాబ్ బిన్ లవీ తెగకు చెందిన వారు. హజ్రత్ సయీద్ బిన్ జైద్ రజి ఉర్ఫ్ అబుల్ అ'వర్ అని మరి కొందరు అబూ సౌర్ అని చెప్పుకుంటారు. వీరు పొడుగ్గా, గోధుమ రంగు, ఒత్తైన జుట్టు కలిగి వుండేవారు. వీరు హజ్రత్ ఉమర్ బిన్ ఖత్తాబ్ రజి చిన్నాన కుమారులు.

హజ్రత్ సయీద్ రజి సోదరి ఆతిక వివాహము హజ్రత్ ఉమర్ రజితో జరిగింది హజ్రత్ ఉమర్ రజి సోదరి ఫాతిమా వివాహము హజ్రత్ సయీద్‌తో జరిగింది. ఈ సోదరి వల్లనే హజ్రత్ ఉమర్ రజి ఇస్లాంను స్వీకరించారు. హజ్రత్ సయీద్ రజి తండ్రి జైద్ బిన్ అమ్రూ మూర్ఖత్వ కాలములో ఒకే దేవుణ్ణి ఆరాధించేవారు. హజ్రత్ ఇబ్రాహీం అలైహిస్సలాం ధర్మమును అన్వేషించేవారు. హజ్రత్ ఇబ్రాహీమ్ (అ) ఆరాధ్యదైవమే నా ఆరాధ్య దైవమని చెప్పుకునే వారు.

ఆమిర్ ఇట్లనిరి. హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం అవతరించినప్పుడు నేను ఇస్లాంలో చేరితిని. జైద్ బిన్ అమ్రూ సందేశము మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు అందించి సలాం తెలిపినాను. హుజూర్ సలానకు సమాధానము చెప్పి, వారు కరుణించబడుటకు దుఆ చేశారు. అనంతరం ఇట్లనిరి. అతను స్వర్గములో నడుస్తున్నట్లు నేను అతనిని చూశాను.

ఒక సారి హజ్రత్ సయీద్ బిన్ జైద్ రజి, హజ్రత్ ఉమర్ బిన్ ఖత్తాబ్ రజి లు మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు వచ్చి హుజూర్ (స)ను జైద్ బిన్ అమ్రూ గురించి అడిగారు. అనగా హజ్రత్ సయీద్ తండ్రి గురించి. అప్పుడు మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. అల్లాహ్ జైద్ బిన్ అమ్రూను క్షమించుగాక! వారిని కరుణించుగాక! వారు ఇబ్రాహీమ్ మతమును పాటిస్తు మృతి చెందారు అని తెల్పినారు.

హజ్రత్ అబూబకర్ రజి, హజ్రత్ ఉమర్ రజి, హజ్రత్ ఉస్మాన్ రజి, హజ్రత్ అలీ రజి, హజ్రత్ తల్హా రజి, హజ్రత్ జుబైర్ రజి, హజ్రత్ సఅద్ రజి, హజ్రద్ అబ్దుర్రహ్మాన్ రజి మరియు హజ్రత్ సయీద్ బిన్ జైద్ రజిలు యుద్ధంలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ముందు పోరాడేవారు, అనగా హుజూర్ (స) ను కాపాడేవారు, మరియు నమాజ్‌లలో హుజూర్ (స) వెనుకాలే నిలబడేవారు.

హజ్రత్ సయీద్ బిన్ జైద్ రజి కాలంలో అనేక విప్లవాలు తలెత్తాయి. రెండు పదుల సంఖ్యల పరస్పర యుద్ధాలు జరిగాయి. అయినా కూడ వారు తమ నిష్టాపరత, విజ్ఞత వలన అన్ని రకాల అలజడుల నుండి దూరమున్నారు. పైగా వారు ఎవరి గురించి అయిన ఏదేని అభిప్రాయమును కల్గియున్నచో నిస్సంకోచముగా అలస్యము చేయకుండా దానిని వారు బహిర్గత పర్చేవారు.

ఒక రోజు కూఫా మస్జిద్‌లో ముఘైరహ్ బిన్ షుఅబ రజి హజ్రత్ అలీని గూర్చి చెడుగా మాట్లాడం జరిగింది. అందుకు హజ్రత్ సయీద్ బిన్ జైద్ రజి ఇలా అన్నారు. ఓ ముఘైరహ్ బిన్ షొఅబ్! ఓ ముఘైరహ్ బిన్ షొఅబ్! ఓ ముఘైరహ్ బిన్ షొఅబ్! రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెల్పుచుండగా నేను విన్నాను. పది మంది స్వర్గానికి వెళ్ళుతారు వారిలో హజ్రత్ అలీ రజి కూడ ఒకరు.

ప్రస్తావించబడుచున్న అనుచరుని పేరు హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ రజి. వీరిని గూర్చి ఈ రోజు కొద్దిగా ప్రస్తావించెదను. హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ రజి గారి పేరు మూర్ఖత్వపు కాలంలో అబ్దే అమ్రూ గా పిలువబడేది. మరొక కథనము ప్రకారం అబ్దుల్ కాబా అని పిలువబడేది.

హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ రజి కూడ స్వర్గములోకి ప్రవేశించుతారని ఈ ప్రపంచములోనే శుభవార్తను పొందిన 10 మంది అనుచరులలో ఒకరు. ఖిలాఫత్ ఎన్నిక కొరకు ఏర్పాటు చేయబడిన ఆరుగురు కమిటి సభ్యులలో వీరు కూడ ఒకరు. వారిని గూర్చి హజ్రత్ ఉమర్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మృతి చెందునప్పుడు వీరందరి పట్ల సంతృప్తిని వ్యక్త పరిచారని కూడ తెలిపారు.

హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ బదర్ యుద్ధముతో పాటు ఇతర అన్ని యుద్ధాలలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలసి పాల్గొన్నారు.

మొత్తానికి ఈ త్యాగాలు, అభిమానాలు, ప్రేమలు. ఇవన్ని ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పట్ల వారు చూపించారు. అందుకే వారికి వారి ప్రాణాల పట్ల ఎలాంటి ఆసక్తి లేకుండెను. హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ గారి ప్రస్తావన కొంత మిగిలియున్నది తరువాత ప్రస్తావించెదను.

**సయ్యద్నా అమీరుల్ మోమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ 12 జూన్ 2020,(12 ఎహ్‌సాన్ 1399 హి.ష) తేదిన మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్‌లో ప్రసంగించిన జుమా ఖుత్బా.**

أَشْهَدُ أَنْ لَا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهُ لَا شَرِيكَ لَهُ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُهُ

أَمَّا بَعْدُ فَأَعُوذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيمِ۔ بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ۔ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ۔

اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ۔

صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ۔

నేడు నేను ప్రస్తావించనున్న అనుచరులలో ఒకరి పేరు హజ్రత్ సయీద్ బిన్ జైద్ రజి. హజ్రత్ సయీద్ రజి తండ్రి పేరు జైద్ బిన్ అమ్రూ కాగా వారి తల్లి పేరు ఫాతిమా బిన్తె బ'జత్. వీరు అదీ బిన్ కాబ్ బిన్ లవీ తెగకు చెందిన వారు. హజ్రత్ సయీద్ బిన్ జైద్ రజి ఉర్ఫ్ అబుల్ అ'వర్ అని మరి కొందరు అబూ సౌర్ అని చెప్పుకుంటారు. వీరు పొడుగ్గా, గోధుమ రంగు, ఒత్తైన జుట్టు కలిగి వుండేవారు. వీరు హజ్రత్ ఉమర్ బిన్ ఖత్తాబ్ రజి చిన్నాన కుమారులు. వీరి వంశ వృక్షము నాలుగవ తరంలో నుఫైల్ వద్దకు చేరుకున్నప్పుడు హజ్రత్ ఉమర్ రజితో కలిసిపోవును. ఎనిమిదవ తరంలో కాబ్ బిన్ లవీ వద్ద హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలిసిపోవును.

(ఉసదుల్ ఘాబా సంపుటి 2, పుట 476, సయీద్ బిన్ జైద్, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2003) (అత్తబ్ఖాతుల్ కుబ్రా సంపుటి 3, పుట 292, 294, సయీద్ బిన్ జైద్ వ మిన్ బని అద్ది బిన్ కఅబ్ బిన్ లువ్వి, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1990) (స0కరణ: రోషన్ సితారే, రచయిత గలాం బారి సైఫ్ సంపుటి 2, పుట 155).

హజ్రత్ సయీద్ రజి సోదరి ఆతిక వివాహము హజ్రత్ ఉమర్ రజితో జరిగింది హజ్రత్ ఉమర్ రజి సోదరి ఫాతిమా వివాహము హజ్రత్ సయీద్‌తో జరిగింది. ఈ సోదరి వల్లనే హజ్రత్ ఉమర్ రజి ఇస్లాంను స్వీకరించారు. హజ్రత్ సయీద్ రజి తండ్రి జైద్ బిన్ అమ్రూ మూర్ఖత్వ కాలములో ఒకే దేవుణ్ణి ఆరాధించేవారు. హజ్రత్ ఇబ్రాహీం అలైహిస్సలాం ధర్మమును అన్వేషించేవారు. హజ్రత్ ఇబ్రాహీమ్ (అ) ఆరాధ్యదైవమే నా ఆరాధ్య దైవమని చెప్పుకునే వారు. (ఉసదుల్ ఘాబా సంపుటి 2, పుట 476, సయీద్ బిన్ జైద్ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2003) (ఉసదుల్ ఘాబా సంపుటి 2, పుట 368, జైద్ బిన్ అమ్రూ బిన్ నుఫైల్ , దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2003).

ఆ కాలములో కూడ దైవ ఏకత్వమును విశ్వసించే వారుండేవారు. ఇస్లాం కంటే ముందు హజ్రత్ ముహ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఏ ధర్మమును పాటించేవారు?, ఎవరని ఆరాధించేవారు? ని కొన్ని సార్లు పిల్లలు ప్రశ్నిస్తుంటారు. అయితే హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం అందరికంటే గొప్పగా దైవ ఏకత్వమును పాటించేవారు. వారు (స) కూడ ఒకే దేవుణ్ణి ప్రార్థించేవారు.

జైద్ బిన్ అమ్రూ అన్ని రకాల పాపములు, నేరములు తుదకు అన్యారాధకులు వధించిన మాంసమును కూడ తినేవారు కాదు. ఒకసారి దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను అవతరణ ప్రకటన కన్న ముందు జైద్ బిన్ అమ్రూ కలిసారు. దీని వివరములు బుఖారిలో ఇలా ప్రస్తావించబడినది. హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ రజి ఇలా ఉల్లేఖించారు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం బల్దహ్ అనే ప్రాంతములోని దిగువన జైద్ బిన్ అమ్రూ బిన్ నుఫైల్‌ను కలిసారు. అప్పటికి దైవ ప్రకవ్త సల్లల్లాహు అలైహి వసల్లంపై దైవవాణి అవతరణ ప్రారంభము కాలేదు. అనగా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవక్తగా అవతరించక ముందు ఈ సంఘటన జరిగినది. బల్దహ్ అనునది మక్కా నుండి పడమర వైపు వున్న ఒక లోయ. తమీమ్ అనే రహదారిలో ఇది వచ్చును. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం కొరకు ఆహారము వడ్డించబడెను. అప్పుడు వారు సల్లల్లాహు అలైహి వసల్లం తినుటకు నిరాకరించిరి. బదులుగా జైద్ ఇట్లనెను. మీరు వధిస్తున్నటి వంటి పశువుల మాంసము నేను కూడ తినను. అల్లాహ్ నామముతో వధించబడినది మాత్రమే నేను తింటాను. ముందస్తు జాగ్రత్తగా అల్లాహ్ తప్ప మరో దేవత పేరున వధించబడినదని హజ్రత్ ముహ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం తినుటకు నిరాకరించిరి. కాని జైద్ కూడ నేను సైతం అల్లాహ్ తప్ప మరో దేవత పేరున వధించబడిన పశువు మాంసము తినననని తెలిపెను. హదీసు ఇంకా ఇట్లు కొనసాగుచున్నది. జైద్ బిన్ అమ్రూ ఖురైషీల మాంసమును ఇష్టపడే వారు కాదు. మేకను కూడ అల్లాహ్ తఆలాయే పుట్టించెను, ఆకాశము నుండి దాని కొరకు నీటిని పంపెను, భూమిపై దాని కొరకు మేతను పెంచెను, కావున మీరు అల్లాహ్ పేరును విడిచి మరొక దేవత పేరున ఎందుకు వధిస్తారని అనే వారు. అనగా అల్లాహ్ తప్ప మరో దేవత పేరున వధించడాన్ని వారు ద్వేషించేవారు. దీనిని చాలా పెద్ద పాపముగా భావించేవారు. (సహి బుఖారి, కితాబుల్ ఫజాయిల్, మనాఖిబుల్ అన్సార్, బాబ్ హదీస్ జైద్ బిన్ అమ్రూ బిన్ నుఫైల్ హదీస్ 3626) (ప్రాంగ్ సీరత్ పుట 61, జవార్ అకాడమి కరాచి 2003).


జైద్ బిన్ అమర్ అవిశ్వాసము, అన్యారాధనను ద్వేషించేవారు. సత్యాన్వేషణ కొరకు వారు సుదూర దేశాలలో ప్రయాణించేవారు. వారి ఈ ప్రయాణముల గురించి సహీ బుఖారిలో మరొక హదీసు ఇట్లు లభిస్తుంది.

హజ్రత్ ఇబ్నె ఉమర్ రజి ఇట్లు ఉల్లేఖించారు. జైద్ బిన్ అమ్రూ బిన్ నుఫైల్ సీరియా దేశమునకు సత్యధర్మము గురించి తెలుసుకొని దానిని అనుసరించుటకు వెళ్ళారు. వారక్కడ ఒక యూద పండితున్ని కలిసి వారిని వారి ధర్మము గురించి అడిగి తెలుసుకున్నారు. మీరు మీ ధర్మము గురించి నాకు చెప్పినచో నేను మీ ధర్మమును పాటిస్తానని ఆ యూద పండితునికి తెలియజేసుకున్నారు. అందుకు అతడు " మా ధర్మమును పాటించకు. ఇది చెడిపోయినది. అయినను పాటించినచో నువ్వు కూడ దైవ ప్రకోపమునకు గురి అవుతావు" అని సమాధానమిచ్చెను. అప్పుడు జైద్ " నేను అల్లాహ్ ప్రకోపము నుండి పారిపోవుచున్నాను. అల్లాహ్ ప్రకోపమును భరించు శక్తి ఎన్నటికి నాకు లేదు. అందుకు నాకు శక్తి ఎక్కడున్నది" అని తెలిపెను. మరల వారు " మీ ధర్మము కాకుండా మరేదైనా ధర్మము గురించి నాకు తెలుపగలవా?" అని ప్రశ్నించగా, ఆ యూద పండితుడు మానవుడు సన్మార్గమును పాటించాలని మాత్రమే నాకు తెలుసును అని తెలిపెను. అప్పుడు జైద్ హనీఫ్ (సన్మార్గమనగా) ఏమిటి అని మరల ప్రశ్నించెను. ఇబ్రహీం మతమని, అతడు యూదుడు కాదు, క్రైస్తవుడు కాదు , కేవలం ఏకైక అల్లాహ్‌ను మాత్రమే ఆరాధించేవారు అని తెలిపెను. అనంతరం జైద్ అక్కడి నుండి లేచి ఒక క్రైస్తవ పండితున్ని కలిసెను. అతనిని కూడ ఇలాగే అడిగి తెలుసుకొనెను. అందుకు అతడు కూడ " నువ్వు మా ధర్మమును ఎన్నడు అనుసరించకుము, అలా అనుసరించినచో అల్లాహ్ శాపమునకు గురి కావచ్చునని " తెలిపెను. అందుకు "నేను అల్లాహ్ శాపము నుండి దూరముగా పరుగెత్తుతున్నాను. అల్లాహ్ శాపమును, అతని ప్రకోపమును భరించు శక్తి ఏ మాత్రం నాకు లేదు" అని జైద్ సమాధానమిచ్చెను. అనంతరం "నాకు మీరు మరొక ధర్మము గురించి తెలుపగలరా?" అని జైద్ అతనిని అడుగగా, అప్పుడు అతడు " మానవుడు హనీఫ్ అనగా సన్మార్గమును పాటించాలనే విషయము నాకు తెలుసును" అని సమాధానవమిచ్చెను. హనీఫ్ అనగా ఏమిటి? అని జైద్ మరల ప్రశ్నించగా, అతడు " ఇబ్రాహీమ్ ధర్మము అని, వారు యూదులు గాని, క్రైస్తవులుగాని కాదని, కేవలం ఒక్క అల్లాహ్‌ను మాత్రమే ఆరాధించేవారు'' అని సమాధానమిచ్చెను. హజ్రత్ ఇబ్రాహీమ్ అలైహిస్సలాం గురించి వారి అభిప్రాయాన్ని జైద్ విన్న తర్వాత అక్కడి నుండి బయటికి వచ్చెను. జైద్ బయట ఉన్న ఒక మైదానములోకి చేరుకున్నప్పుడు తమ రెండు చేతులు పైకి ఎత్తి "ఓ నా అల్లాహ్! నేను హజ్రత్ ఇబ్రాహీమ్ మతమును పాటిస్తున్నానని నేను అంగీకరిస్తున్నాను " ప్రకటించెను.

(సహి బుఖారి, కితాబుల్ ఫజాయిల్ మనాఖిబుల్ అన్సార్, బాబ్ జైద్ బిన్ అమ్రూ బిన్ నుఫైల్ హదీస్ 3627).

జైద్ బిన్ అమ్రూ హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం కాలమును పొందారు. కాని వారు ప్రవక్తగా ప్రకటించక ముందే మృతి చెందారు. హజ్రత్ ఆమిర్ బిన్ రబీఅ రజి ఇట్లు ఉల్లేఖించారు. జైద్ బిన్ అమ్రూ సత్యధర్మమును అన్వేషించే వారు. వారు క్రైస్తవము, యూద ధర్మము, విగ్రహాలు, శిల్పముల ఆరాధనను ద్వేషించేవారు. వారు తమ జాతితో విభేదించేవారు. వారి జాతి విగ్రహాలను, వారి తాత ముత్తాతలు ఆరాధించే ఆరాధనలను విడిచి పెట్టానని ప్రకటించేవారు. వారు వధించిన మాంసమును సైతం వారు తినే వారు కాదు. ఒక సారి వారు నాతో ఇట్లనిరి. ఓ ఆమిర్! నాకు నా జాతితో విభేదము గలదు. నేను ఇబ్రాహీమ్ మతమును అనుసరిస్తాను. వారు ప్రార్థించే అనగా ఇబ్రాహీమ్ అలైహిస్సలాం, ఇస్మాయీల్ అలైహిస్సలాంను నేను అనుసరిస్తున్నాను. వారు కూడ ఇదే ఖిబ్లా వైపు ప్రార్థన చేసేవారు. ఇస్మాయీల్ వంశములో ఒక ప్రవక్త అవతరిస్తాడని నేను నిరీక్షిస్తున్నాను. కాని అతనిని దృవీకరించుటకు, అతనిని విశ్వసించుటకు, అతడు నిజమైన ప్రవక్త అని సాక్ష్యమిచ్చుటకు అతని కాలము నాకు లభించదని నేను భావిస్తున్నాను. ఓ ఆమిర్! నువ్వు అతని కాలము పొందినచో అతనికి నా సలాం తెలుపుము. ఆమిర్ ఇట్లనిరి. హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం అవతరించినప్పుడు నేను ఇస్లాంలో చేరితిని. జైద్ బిన్ అమ్రూ సందేశము మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు అందించి సలాం తెలిపినాను. హుజూర్ సలాంనకు సమాధానము చెప్పి, వారు కరుణించబడుటకు దుఆ చేశారు. అనంతరం ఇట్లనిరి. అతను స్వర్గములో నడుస్తున్నట్లు నేను అతనిని చూశాను.

(సేకరణ: రోషన్ సితారే, రచయిత గులాం బారి సైఫ్ సంపుటి 2, పుట 156) (అత్తబ్ఖాతుల్ కుబ్రా లి ఇబ్నే సఅద్ సంపుటి 3, పుట






290, సయీద్ బిన్ జైద్, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 1990)

జైద్ బిన్ అమ్రూ ఏకైక దేవున్ని నమ్ముతు న్నందుకు చాలా గర్వపడేవారు. హజ్రత్ అస్మా బిన్తె అబూబకర్ మూర్ఖత్వ కాలములోని ఒక సంఘటన ఇట్లు తెలిపినారు. నేను జైద్ బిన్ అమ్రూను కాబాకు అనుకొని నిలబడి ఇట్లనుచుండగా చూశాను. ఓ ఖురైష్ ప్రజలారా! అల్లాహ్ ప్రమాణముగా నేను తప్ప మీలో మరెవ్వరు ఇబ్రాహీమ్ ధర్మమును పాటించు వారు లేరు. జైద్ కుమార్తెలను సజీవంగా పాతి పెట్టేవారు కాదు. ఇలాంటి ఆచారము అనగా కుమార్తెలను సజీవంగా పాతి పెట్టే ఆచారము అరబ్బులలోని కొన్ని తెగలలో కొనసాగేది. వారు అలా పాతి పెట్టే వారు కాదు. ఎవరైనా తమ కుమార్తెను పాతి పెట్టదలచినట్లు వారికి తెలిసినచో వారు అతని వద్దకు చేరుకొని ఇట్లనే వారు. ఆమెను హతమార్చకు. నీ బదులు నేను ఆమె ఖర్చులను, ఆహారమును అందిస్తాను. కావున ఆమెను వారు తీసుకొని, ఆమెను పోషించేవారు. ఆమె యుక్తవయస్సుకు చేరినప్పుడు ఆమె తండ్రితో వారిట్లనే వారు. నువ్వు కోరినచో నేను ఈమెను మీకు అప్పగిస్తాను. లేనిచో నువ్వు కోరినచో ఈమె పనులన్నిటిని నేను పూర్తి చేస్తాను.

(సహి బుఖారి, కితాబ్ ఫజాయిలుల్ మనాఖిబుల్ అన్సార్ బాబ్ హదీస్ జైద్ బిన్ అమ్రూ బిన్ నుఫైల్ హదీస్ 3828)

అనగా వివాహ ఖర్చులు మొదలైనవన్ని పూర్తి చేస్తాను. మరో కథనములో ఇట్లు గలదు. హజ్రత్ అస్మా బిన్తె అబూబకర్ ఇట్లు తెలిపిరి. మొదటి హదీసు బుఖారికి చెందినది. ఈ రెండవ హదీసు ఉస్దుల్ ఘాబలోనిది. హజ్రత్ అస్మా బిన్తె అబూబకర్ రజి ఇట్లు తెలిపిరి. కాబాకు ఆనుకొని నిలబడి ఇట్లనుచుండగా నేను విన్నాను. ఓ ఖురైష్ ప్రజలారా! ఎవరి చేతిలో నా ప్రాణమున్నదో ఆ అల్లాహ్ ప్రమాణముగా నేను తప్ప మీలో మరెవరు ఇబ్రాహీమ్ ధర్మమును పాటించడం లేదు. వారిట్లనే వారు. నీకు ఇష్టమైన ప్రార్థన పద్ధతి నాకు తెలిసినచో నేను అదే పద్ధతిలో ప్రార్థన చేసేవాడినని అనే వారు. కాని నాకు ఆ పద్ధతి తెలియదు. అనంతరం వారు తమ అరచేతి ఆధారముతో సాష్టాంగము చేసేవారు.

(ఉసదుల్ ఘాబా సంపుటి 2, పుట 369–370, జైద్ బిన్ అమ్రూ బిన్ నుఫైల్ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ లిబ్నాన్ 2003)

సయీద్ బిన్ ముసయ్యిబ్ రజి ఇట్లు ఉల్లేఖించారు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అవతరణ కంటే 5 సంవత్సరముల ముందు జైద్ బిన్ అమ్రూ మృతి చెందారు. వారు మృతి చెందినప్పుడు ఖురైషీలు ఖానా కాబాను నిర్మిస్తుండిరి. నేను ఇబ్రాహీమ్ మతమును పాటిస్తున్నానని వారనే వారు. ఇంతటి వరకు హజ్రత్ సయీద్ బిన్ జైద్ ప్రస్తావన జరుగుతుండెను. వారి తండ్రి ప్రస్తావన క్రమంలో వచ్చినది. కుమారునికి కూడ ఇస్లాంలో గొప్ప స్థాయి లభించినది. తండ్రి పుణ్యముల వలన వారు సైతం చరిత్రలో చోటు సంపాదించుకున్నారు. కావున నేను కూడ వారి గురించి ఇక్కడ ప్రస్తావించాను. ఎందుకనగా ఈ కథనములు బుఖారి పుస్తకములో గలవు. ఇప్పుడు హజ్రత్ సయీద్ బిన్ జైద్ రజి మిగతా వివరములు తెలుపుతాను.

ఒక సారి హజ్రత్ సయీద్ బిన్ జైద్ రజి, హజ్రత్ ఉమర్ బిన్ ఖత్తాబ్ రజి లు మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు వచ్చి హుజూర్ (స)ను జైద్ బిన్ అమ్రూ గురించి అడిగారు. అనగా హజ్రత్ సయీద్ తండ్రి గురించి. అప్పుడు మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. అల్లాహ్ జైద్ బిన్ అమ్రూను క్షమించుగాక! వారిని కరుణించుగాక! వారు ఇబ్రాహీమ్ మతమును పాటిస్తు మృతి చెందారు అని తెల్పినారు. అనంతరం జైద్ బిన్ అమ్రూ ప్రస్తావన వచ్చినప్పుడు ముస్లిములు వారి కొరకు కరుణ, క్షమాపణ కొరకు దుఆ చేసేవారు.

(సేకరణ : రోషన్ సితారే, రచయిత గులాం బారి సైఫ్ సంపుటి 2, పుట 156–157) (అత్తబ్ఖాతుల్ కుబ్రా సంపుటి 3, పుట 291, సయీద్ బిన్ జైద్ వ మిన్ బనీ అద్ది బిన్ కఅబ్ బిన్ లువ్వి. దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 1990)


మరొక కథనములో ఇట్లు గలదు. జైద్ బిన్ అమ్రూ గురించి హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంను ప్రశ్నించగా అతడు ఒక్కడే పునరుత్థాన దినమున ఒక జాతికి సమానంగా లేపబడునని తెలిపిరి.

(ఉసదుల్ ఘాబా సంపుటి 2, పుట 368, జైద్ బిన్ అమ్రూ వ బిన్నుఫైల్ , దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ లిబ్నాన్ 2003).

హజ్రత్ సయీద్ బిన్ జైద్ రజి గారు హజ్రత్ ఉమర్ రజి బావ గారనే విషయాన్ని నేను ముందే తెలిపాను. అదే విధముగా హజ్రత్ సయీద్ బిన్ జైద్ రజి గారి చెల్లలు ఆతిక బిన్త్ జైద్ రజిను హజ్రత్ ఉమర్ రజి వివాహం చేసుకున్నారు. హజ్రత్ సయీద్ బిన్ జైద్ రజిమరియు వారి శ్రీమతి హజ్రత్ ఫాతిమా బిన్త్ ఖత్తాబ్ రజి ప్రారంభ సంవత్సరాలలోనే ఇస్లాంను స్వీకరించారు. ఆరంభములోనే ముస్లింలు అయినారు. వీరు ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం దారే అర్కమ్‌ను ప్రారంభించక ముందే ఇస్లాంను స్వీకరించారు. హజ్రత్ సయీద్ రజి గారి శ్రీమతి నేను ముందుగా తెల్పినట్లుగా హజ్రత్ ఉమర్ రజి ఇస్లాం స్వీకరించుటకు కారణమయ్యెను. ఆ వివరణ హజ్రత్ ఖబ్బాబ్ బిన్ అర్త్ రజి ప్రస్తావనలో వివరించడం జరిగింది. కాని ఇక్కడ హజ్రత్ సయీద్ రజిను గూర్చిన ప్రస్తావన గలదు. కావున సంక్షిప్తగా వివరించెదను.

హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ గారు సీరత్ ఖాతమున్నబీయ్యీన్‌లో ఈ విధముగా పేర్కొన్నారు.

హజ్రత్ హంజ రజి ఇస్లాం స్వీకరించి కేవలం కొన్ని రోజులు మాత్రమే అయ్యింది. అల్లాహ్ తఆలా ముస్లిములకు మరో సంతోషకరమైన సంఘటన చూపించెను. అనగా అప్పటి వరకు ఇస్లాం పట్ల బద్ధ శత్రువుగా వున్నటువంటి హజ్రత్ ఉమర్ రజి ఇస్లాంను స్వీకరించారు. హజ్రత్ ఉమర్ రజి స్వభావ రీత్య కఠినత్వము కల్గి ఉండేవారు. కాని ఇస్లాం పట్ల వారికి ఉన్నటువంటి ద్వేషము ఆ కఠినత్వాన్ని మరింత పెంచింది. కావున వారు ఇస్లాం స్వీకరించుటకు ముందు పేద, బలహీన ముస్లిములను వారు ఇస్లాం స్వీకరించినందున వారిని ఉమర్ తీవ్ర ఇబ్బందులకు గురి చేసేవారు. వారిని బాధలకు గురి చేస్తూ చివరికి అలసిపోయేవారు. ముసల్మానులు ఇస్లాంను విడిచి పెట్టే పరిస్థితి ఏ విధముగాను కనిపించనందున ఈ పీడనమునకు స్థాపకులైన వారినే అనగా హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంనే ఎందుకు అంతమొందించకూడదనే ఆలోచన వారికి కలిగెను. ఈ ఆలోచన రాగానే వారు ఖడ్గము చేత పట్టుకొని ఇంటి నుండి బయలు దేరి, హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంను అన్వేషించ సాగిరి. నగ్న ఖడ్గమును తీసుకొని వెళ్తుండగా మార్గమధ్యలో వారిని ఒక వ్యక్తి చూచి ఇట్లడిగెను. ఓ ఉమర్! ఎక్కడికి వెళ్తున్నావు? ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం)ను అంతమొందించుటకు వెళ్తున్నాని ఉమర్ సమాధానమిచ్చెను. నువ్వు ముహమ్మద్‌ను హతమార్చి బనూ అబ్దె మున్నాఫ్‌లతో సురక్షితంగా వుండగలవా? అని అతడడిగి ఇట్లనెను. కాస్త నువ్వు నీ ఇంటి వార్త తెలుసుకో. నీ సోదరీ, నీ బావ ఇస్లాం స్వీకరించారు. హజ్రత్ ఉమర్ వెంటనే తమ సోదరి ఫాతిమా ఇంటికి తిరుగు ముఖం పట్టెను. ఇంటికి సమీపమునకు చేరుకోగా లోపలి నుండి పవిత్ర ఖుర్ఆన్ పఠన శబ్దము వినిపించ సాగెను. ఆ సమయంలో ఖబ్బాబ్ బిన్ అర్త్ ఎంతో మధుర స్వరముతో పఠించు చుండిరి. ఆ స్వరము వినగానే ఉమర్‌కు కోపము మరింత పెరిగింది. కావున వేగంగా ఇంట్లోకి ప్రవేశించారు. కాని వారి అలికిడి వినగానే ఖబ్బాబ్ రజి తక్షణమే దాక్కొనిరి.

R. Subbarao
MARKETING HEAD

GENESIS AQUA NATURELS
89855 87875, 99494 12352
genesisaquanaturels@gmail.com
#C Block, Flat No. 414,
Madhinagauda,
Hyderabad,
Telangana - 500 050.

J.K WOOD WORKS Mob.9393727201
Spl.Capboard & Interior 7989385296
#8-125/A, Chandanagar, Hyderabad
దుఆ ఆశించువారు: SK Meera sb, Jagadth giri gutta, Hyderabad, (Telangana)

పవిత్ర ఖుర్ఆన్ పుటలను ఎక్కడో ఒక చోట ఫాతిమా దాచి పెట్టింది. హజ్రత్ ఉమర్ సోదరి పేరు ఫాతిమా. మీరు కూడ ధర్మభ్రష్టులైనారని నేను విన్నాను అని హజ్రత్ ఉమర్ గద్దిస్తు వారిని ప్రశ్నించెను. ఇలా అడిగి తమ బావ సయీద్ బిన్ జైద్‌పై చెయ్యి చేసుకొనడం ప్రారంభించెను. ఫాతిమా తమ భర్తను కాపాడుకొనుటకు ముందుకు రాగా ఆమెకు కూడ గాయాలైనవి. కాని ఫాతిమా ధైర్యముతో "అవును మేము ఇస్లాం స్వీకరించాము, నువ్వు చేయదలచుకున్నది చేసుకో. ఇక మేము ఇస్లాంను వీడలేము" అని సమాధానము ఇచ్చింది. హజ్రత్ ఉమర్ చాలా కోపము గల వ్యక్తి అయినను ఆ కోపం వెనుక ప్రేమ, నిర్మలత కూడ తొణికిసలాడుతుండెను. అది కొన్ని సార్లు బహిర్గతమయ్యేది. ధైర్యముతో తన సోదరి చెప్పిన మాట విన్న తర్వాత తల పైకి ఎత్తి చూడగా ఆమె రక్తముతో ముద్దయ్యెను. ఈ దృశ్యము ఉమర్ మనస్సును చలించి వేసింది. ఫలితముగా కొద్ది సేపు మౌనము పాటించిన తర్వాత మీరు చదువుతున్న శాసనము నాకు చూపమని అడిగిరి. నువ్వు ఆ పుటలను వ్యర్థము చేయుదువు, కావున నేను చూపనని ఫాతిమా బదులిచ్చెను. అందుకు ఉమర్ " లేదు నేను వృథా చేయను. తప్పక తిరిగిస్తాను" అని సమాధానమిచ్చారు. అయినను ఫాతిమా " కాని నువ్వు పరిశుభ్రముగా లేవు. పవిత్ర ఖుర్ఆన్‌ను పరిశుభ్రముగా ఉన్నప్పుడు మాత్రమే ముట్టుకోవలెను . కావున ముందు నువ్వు స్నానమాచరించి, ఆ తరువాత చూడుము " అని సలహా ఇచ్చింది. హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ గారిట్లు వ్రాసారు: స్నానము చేసినచో హజ్రత్ ఉమర్ కోపము పూర్తిగా చల్లబడునని, అనంతరం వారు నిర్మలమైన మనసుతో ఆలోచించగలరని బహుశః ఆమె ఆలోచించి ఉండవచ్చును. అలా ఉమర్ స్నానము చేసిన తర్వాత ఫాతిమా ఖుర్ఆన్ పేజీలను వారి ముందుకు తీసుకవచ్చింది. వారు తీసుకొని చూడగా తాహా అధ్యాయములోని ఆరంభ సూక్తులవి. హజ్రత్ ఉమర్ ఒక గంభీర హృదయముతో వాటిని చదవడం మొదలు పెట్టాడు. ఒక్కొక్క అక్షరము ఈ సత్య స్వభావికుని హృదయములో దిగుతు తమ ప్రభావము చూపుతుండెను. చదువుతు హజ్రత్ ఉమర్ ఈ సూక్తి వరకు చేరుకున్నప్పుడు.

اِنَّنِیۡۤ اَنَا اللّٰہُ لَاۤ اِلٰہَ اِلَّاۤ اَنَا فَاعۡبُدۡنِیۡ ۙ وَ اَقِمِ الصَّلٰوۃَ لِذِکۡرِیۡ ﴿۱۵﴾
اِنَّ السَّاعَۃَ اٰتِیَۃٌ اَکَادُ اُخۡفِیۡہَا لِتُجۡزٰی کُلُّ نَفۡسٍۭ بِمَا تَسۡعٰی ﴿۱۶﴾

(తాహా: 15-16)

అనగా నేను నిశ్చయముగా అల్లాహ్‌ను. నేను తప్ప మరో ఆరాధ్యదైవము లేదు. కనుక నీవు నన్నే ఆరాధించుము. నా స్తోత్రమును ప్రార్థనలను (నమాజ్‌ను) స్థిరపరచుము. పునరుత్థాన దినము నిశ్చయముగా రానున్నది. సమీపములోనే దానిని నేను బహిర్గతమొనర్చ వచ్చును. (ఆ దినమున) ప్రతి ఆత్మకు దాని కర్మానుసారము ప్రతిఫలము ఇవ్వబడును.

హజ్రత్ ఉమర్ రజి ఈ సూక్తి చదివినప్పుడు వారికి జ్ఞానోదయం అయ్యింది. నిద్రిస్తున్న వారి సత్యస్వభావము మేల్కొనెను. కావున వారు నిస్సంకోచంగా ఇట్లనిరి. ఇదెంతటి విచిత్రమైన, పవిత్ర శాసనము. ఖబ్బాబ్ ఈ పదములు వినగానే సత్వరమే బయటికి వచ్చి అల్లాహ్ తఆలాకు కృతజ్ఞతలు తెలిపి ఇట్లనిరి. ఇది రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం దుఆ ఫలితమే. అల్లాహ్ ప్రమాణము! వారి ఇట్లు దుఆ చస్తుండగా నేను నిన్ననే విన్నాను. ఓ అల్లాహ్! ఉమర్ ఇబ్నే అల్ ఖత్తాబ్ లేదా అమరూ బిన్ హాశ్శామ్ అనగా అబూజహల్‌లో ఒకరికి తప్పక ఇస్లాం అనుగ్రహించుము. ఇప్పుడు హజ్రత్ ఉమర్‌కు ఒక్కొక్క క్షణం భారమగుతుండెను. ఈ శాసనము చదివిన తర్వాత, హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం స్థాయిని గుర్తించిన తర్వాత అక్కడ నిలబడటం వారికి కష్టతరమగుచుండెను. ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇప్పుడెక్కడున్నారో నాకు వెంటనే చెప్పుమని ఉమర్ రజి ఖబ్బాబ్‌ను అడిగిరి. కాని వారు తీవ్ర ఆందోళనకర స్థితిలో ఉన్నందున ఖడ్గమును ఒరలో పెట్టుకోవలెననే ఆలోచన వారికి కలుగ లేదు. అలాగే నగ్న ఖడ్గమును చేత పట్టుకొని వుండిరి. ఆ రోజులలో ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం దారె అర్ఖమ్‌లో ఉంటున్నందున ఖబ్బాబ్ వారికి ఆ చిరునామను తెలిపారు. అలా ఉమర్ దారే అర్కమ్ చేరుకొని, తలుపులను గట్టిగా కొట్టడం ప్రారంభించెను. నగ్న ఖడ్గము పట్టుకొని ఉన్నటు వంటి హజ్రత్ ఉమర్‌ను చూచి తలుపులు తెరుచుటకు అనుచరులు చాలా సమయం వరకు ఆలోచనలో పడ్డారు. మరోవైపు తలుపులు తెరవమని హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశించారు. అక్కడే వున్న హజ్రత్ హంజ రజి కూడ ఇట్లనిరి. తలుపు తెరవండి. సదుద్దేశముతో వచ్చినచో మంచిది. ఒకవేళ దురుద్దేశముతో వచ్చినచో అతని ఖడ్గముతోనే అతని తల నరికి వేస్తాను అని హెచ్చరించెను. మొత్తానికి తలుపులు తెరిచారు. నగ్న ఖడ్గము పట్టుకొని ఉమర్ లోనికి ప్రవేశించారు. వారిని చూచి ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ముందుకు వచ్చి ఉమర్ చాతిని పట్టుకొని గట్టిగా కుదిపి ఇట్లనిరి. ఉమర్ ఏ ఉద్దేశముతో వచ్చావు? అల్లాహ్ ప్రమాణముగా! నువ్వు దైవ శిక్ష కొరకు పుట్టించ బడలేదు. నువ్వు దైవ శిక్ష కొరకు జన్మించలేదని హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం చెప్పిరి. అందుకు ఓ దైవ ప్రవక్త! నేను ఇస్లాం స్వీకరించుటకు వచ్చానని ఉమర్ తెల్పిరి. ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఈ పదములు వినగానే ఆనందముతో అల్లాహు అక్బర్ అని గట్టిగా పలికారు. వెంటనే అనుచరులు కూడ ఎంతో గట్టిగా అల్లాహు అక్బర్ అని నినాదించగా మక్కా పర్వతములు మారుమ్రోగినవి.

(సీరత్ ఖాతమున్నబీయ్యీన్ పుట 157-159)

వీరు హజ్రత్ సయీద్ రజి గారు. వీరే హజ్రత్ ఉమర్ రజి గారు ఇస్లాంను స్వీకరించుటకు కారకులైనారు. హజ్రత్ సయీద్ బిన్ జైద్ రజి ప్రారంభపు ముహాజిర్లలో ఒకరు. వీరు మదీనా చేరుకొని హజ్రత్ రాఫిఅ బిన్ అబ్దుల్ ముజ్జిర్ రజి ఇంట్లో బస చేశారు. అబ్దుల్ ముజ్జిర్ హజ్రత్ అబూ లుబాబ రజి గారి సోదరులు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వారి సోదరత్వంను హజ్రత్ రాఫిఅ బిన్ మాలిక్‌తో మరొక కథనము ప్రకారం హజ్రత్ ఉబై బిన్ కఅబ్‌తో ఏర్పర్చినట్లు గలదు. హజ్రత్ సయీద్ బిన్ జైద్ బదర్ యుద్ధములో పాల్గొనలేదు. అయినా కూడ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం యుద్ధ సంపద నుండి వారికి కూడ భాగాన్ని కేటాయించారు.

( ఉసదుల్ ఘాబా ఫి మఅరుఫతు స్సహాబ, సంపుటి 2, పుట 476, సయీద్ బిన్ జైద్ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2003) (అత్తబ్ఖాతుల్ కుబ్రా సంపుటి 3, పుట 292, సయీద్ బిన్ జైద్ వ మిన్ బని అద్ది బిన్ కఅబ్ బిన్ లువ్వి, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1990)

ఈ కారణం చేతనే అనగా ఏదో ఒక కారణం చేత రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వారిని వారిలో కలిపినందుకు లేదా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశానుసారం ఏ విధముగానైన వారికి ఏదేని భాగమును కేటయించినందుకు వారిని కూడ బద్రి అనుచరులలో పరిగణించడం జరుగుతుంది.

వారు బదర్ యుద్ధంలో పాల్గొనలేక పోవడానికి గల కారణాన్ని హజ్రత్ తల్హా బిన్ ఉబైదుల్లాహ్ రజి గారి ప్రస్తావనలో తెలుపడం జరిగింది. కాని ఇక్కడ కూడ కొద్ది మేరకు ప్రస్తావించ దలిచాను.

మొత్తానికి హజ్రత్ సయీద్ బిన్ జైద్ రజి బదర్ యుద్ధంలో పాల్గొనలేక పోవడానికి గల కారణాలను ఈ విధముగా పేర్కొనడం జరిగింది.

ప్రొ॥ ముహమ్మద్ సలీమ్
9949356387
9949146660
Love for All Hatred for None

మస్రూర్ హోటల్
టీ, టిఫిన్, మీల్స్, చికెన్ బిర్యాని, ఫాస్టు ఫుడ్ లభించును.
నాయుడు పెట్రోల్ పంపు, ఖమ్మం రోడ్, వరంగల్, తెలంగాణ
**అన్ని కంపెనీల సెల్ రిచార్జ్‌లు చేయబడును.**

**ఇమామ్ వాఖ్యములు**

మీకు ఇహలోక పరలోక సాఫల్యము కలగాలని, ప్రజల హృదయాలను జయించాలని మీరు ఆశించుచున్నచో పవిత్రతను ఆచరించుము. తమను తాము చక్కదిద్దుకొని ఇతరులకు ఆదర్శముగా నిలువగలరు. అప్పుడు మీరు సఫలమగుదురు." (ఖుత్బా జుమా 1 జనవరి 2016)

దుఆ ఆశించువారు: *Darga sb, jamat AhmadiyyaVizag (A.P)*

రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సిరియా నుండి ఖురైష్‌ల వ్యాపార బృందం వస్తున్నట్లు గ్రహించి, హుజూర్ (స) మదీనా నుండి బదర్ ప్రాంతానికి బయలు దేరుటకు 10 రోజుల ముందు హజ్రత్ తల్హాబిన్ ఉబైదుల్లాహ్ రజి మరియు హజ్రత్ సయీద్ బిన్ జైద్ రజిలను ఆ వ్యాపార బృందపు సమాచారాన్ని తెలుసుకొనుటకు మదీనా నుండి బయటికి పంపినారు. వారివురు అర్వా అను ఒక ప్రాంతానికి చేరుకున్నారు. వ్యాపార బృందం వారి వద్ద నుండి వెళ్ళిపోవునంత వరకు వారు అక్కడే బస చేశారు. అర్వా ఎఱ్ర సముద్రపు అంచున ఉన్నటు వంటి ఒక విడిది ప్రాంతము. ఈ ప్రాంతము నుండే సిరియా మరియు హిజాజ్‌లకు వ్యాపార బృందాలు వెళ్ళుతుంటాయి. మొత్తానికి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు హజ్రత్ తల్హా మరియు హజ్రత్ సయీద్‌లు రజిలు తిరిగి రావడానికి ముందే ఖురైష్‌ల వ్యాపార బృందం అక్కడి నుండి వెళ్ళిపోయిన విషయం తెలిసింది. ఆ బృందం మదీనా వైపు రావడం లేదని తెలుసుకొని హుజూర్ (స) ఖురైష్‌ల బృందాన్ని ఎదుర్కొనుటకు తమ అనుచరులతో బయలు దేరారు. కాని అప్పటికే వారు మదీనా వైపు రాకుండానే సముద్రపు అంచు నుండి మక్కా వైపు వెళ్ళిపోయారు. కాని వెళ్ళినట్లు కూడ ఖచ్చితమైన సమాచారం లేకుండెను. తమను వెంబడించు వారి నుండి తప్పించుకొనుటకు రాత్రింభవళ్ళు ఖురైష్‌ల బృందం ప్రయాణించింది. పైగా బృంద సభ్యులు వారి మార్గాన్ని కూడ మార్చుకున్నారు. ఎదురెదురు పడలేదు. వారు ఏ మార్గము నుండి ప్రయాణిస్తారని భావించారో ఆ మార్గం నుండి ప్రయాణించలేదు. పైగా వేరొక మార్గమును ఎంచుకొని సముద్రపు అంచు నుండి వెళ్ళిపోయారు. ఆ తరువాత హజ్రత్ తల్హా బిన్ అబ్దుల్లాహ్ మరియు హజ్రత్ సయీద్ బిన్ జైద్‌లు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు సమాచారం అందించుటకు మదీనాకు తిరుగు ప్రయాణం ప్రారంభించారు. వారి ఇరువురికి హుజూర్ (స) బదర్ యుద్ధం కొరకు బయలుదేరిన విషయం తెలియదు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం బదర్‌లో ఖురైష్‌లతో యుద్ధం ప్రారంభించిన రోజున వీరు మదీనాకు చేరుకున్నారు. విషయం తెలుసుకొని వీరు ఇరువురు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిదికి చేరుకోవడం కోసం మరల మదీనా నుండి బయలు దేరినారు. కాని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అప్పటికే యుద్ధం ముగించుకొని తిరిగి మదీనాకు బయలు దేరినారు. అలా ఇరువర్గాల వారు తర్బాన్ ప్రాంతములో తారసపడ్డారు. ఈ తర్బాన్ ప్రాంతం మదీనా నుండి 19 మైళ్ళ దూరంలో ఉన్నటు వంటి ఒక లోయ ప్రాంతం. అక్కడ అధికముగా మంచి నీటి బావులున్నాయి. బదర్ యుద్ధం కొరకు వెళ్ళుచున్న సమయంలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అక్కడే విడిది చేశారు. ఇది రెండవ బృందం, వ్యాపార బృందం వేరొక మార్గంలో వెళ్ళిపోయింది. కాని దాడి చేయుటకు వచ్చినటు వంటి బృందం, సైన్యంతో మక్కా నుండి వచ్చినటు వంటి బృందం మరొక బృందం. వారితోనే బదర్ ప్రాంతములో యుద్ధం జరిగింది. కాని ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆ బృందం యొక్క ఉద్దేశము ఏమిటో తెలుసుకోవాలనే ఆలోచనతోనే బయటికి వెళ్ళారు. అంతేగాని ఒక సైన్యం వస్తుందనే విషయం హుజూర్ (స) తెలియదు. మొత్తానికి హజ్రత్ తల్హా మరియు హజ్రత్ సయీద్ రజిలు యుద్ధంలో పాల్గొనలేదు. అయినా కూడ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం యుద్ధ సంపదలో నుండి వారికి భాగాన్ని కేటాయించారు. అలా వీరు ఇరువురు కూడ బదర్ యుద్ధంలో పాల్గొన్న వారిలోనే పేర్కొనబడ సాగారు.

(అత్తబ్ఖాతుల్ కుబ్రా సంపుటి 3, పుట 292–293, సయీద్ బిన్ జైద్ వ మిన్ బని అద్ది బిన్ కఅబ్ బిన్ లువ్వి, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1990) (సీరతున్నబవియ్యత్ అలా ఝుఅ అల్ ఖుర్‌ఆన్ వ సున్నత్ సంపుటి 2, పు 123,) (ఫ్రాంగ్ సీరత్ పుట 75, జవార్ అకాడమి, కరాచి 2003).

హజ్రత్ సయీద్ బిన్ జైద్ రజి శుభవార్త పొందిన పది మందిలో ఒకరు. అనగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఈ ప్రపంచములోనే తమ శుభప్రదమైన వాక్కుల ద్వారా స్వర్గంలో ప్రవేశించుదురని తెల్పిన పది మంది అనుచరులలో వీరు ఒకరు. హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ రజి మరల ఇలా తెల్పినారు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారు అబూబకర్ రజి, ఉమర్ రజి, ఉస్మాన్ రజి, అలీ రజి, తల్హా రజి, జుబైర్ రజి, అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ రజి, సఅద్ బిన్ అబీ వఖాస్ రజి, సయీద్ బిన్ జైద్ రజి మరియు అబూఉబైదహ్ బిన్ జరహా రజిల పేర్లు ఒక్కొక్కటిగా పలుకుచూ వీరు స్వర్గంలో ప్రవేశించెదరని తెల్పినారు. (రోషన్ సితారే, రచయిత గులాం బారి సైఫ్ సంపుటి 2, పుట 155).

సయీద్ బిన్ జైద్ రజి మరల ఇలా తెల్పినారు: నేను 9 మంది విషయంలో వారు స్వర్గంను పొందెదరని సాక్ష్యమిస్తాను. ఒకవేళ నేను 10 వ వ్యక్తిని గూర్చి ఇలాగే తెల్పినను అది తప్పు అనబడదు. అందుకు ఇతరులు అది ఎలా? అని ప్రశ్నించారు. అందుకు వారు ఇలా తెల్పినారు: మేము రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో పాటు హిరా అనే ఒక పర్వతముపై నిలబడి యున్నాము. అప్పుడది కదల సాగింది. అందుకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అన్నారు. ఓ హిరా పర్వతమా! నీవు నిలకడగా ఉండుము. నిశ్చయముగా నీపై ఒక ప్రవక్త, సత్యవంతుడు, సాక్షమిచ్చువారు గలరు. వారిలో ఒకరు స్వర్గంలో ప్రవేశించునట్టి ఆ పది మంది ఎవరు? అని ప్రశ్నించెను. హజ్రత్ సయీద్ బిన్ జైద్ రజి ఇలా తెల్పినారు: రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం, అబూబకర్ రజి, ఉమర్ రజి, ఉస్మాన్ రజి, అలీ రజి, తల్హా రజి, జుబైర్ రజి, సఅద్ రజి, అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ రజి లు. మరల ఒకరు ఆ పదవ వ్యక్తి ఎవరు? అని ప్రశ్నించగా, హజ్రత్ సయీద్ బిన్ జైద్ రజి ఆ వ్యక్తిని నేనే అని సమాధానమిచ్చారు.

(సునన్ తిర్మిజి, అబువాబుల్ మనాకిబ్, బాబ్ మనాకిబ్ అబి అల్ అవర్ వ అస్మా సయీద్ బిన్ జైద్ హదీస్ 3757) ( ఉసదుల్ ఘాబా, ఫి మఅరుఫతుస్సహాబ, సంపుటి 2, పుట 478, సయీద్ బిన్ జైద్ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2016).

సయీద్ బిన్ జుబైర్ రజి ఇలా తెల్పినారు: హజ్రత్ అబూబకర్ రజి, హజ్రత్ ఉమర్ రజి, హజ్రత్ ఉస్మాన్ రజి, హజ్రత్ అలీ రజి, హజ్రత్ తల్హా రజి, హజ్రత్ జుబైర్ రజి, హజ్రత్ సఅద్ రజి, హజ్రద్ అబ్దుర్రహ్మాన్ రజి మరియు హజ్రత్ సయీద్ బిన్ జైద్ రజిలు యుద్ధంలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ముందు పోరాడేవారు, అనగా హుజూర్ (స) ను కాపాడేవారు, మరియు నమాజ్‌లలో హుజూర్ (స) వెనుకాలే నిలబడేవారు.

(ఉసదుల్ ఘాబా ఫి మఅరుఫతు స్సహాబ సంపుటి 2, పుట 478, సయీద్ బిన్ జైద్, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్).

హకీం బిన్ ముహమ్మద్ తన తండ్రి ఆధారముగా ఈ విధముగా తెలిపారు: హజ్రత్ సయీద్ బిన్ జైద్ ఉంగరంలో ఖుర్‌ఆన్ సుక్తి వ్రాసి ఉండడంను చూశాను.

(అత్తబ్ఖాతుల్ కుబ్రా లి ఇబ్నే సఅద్ సంపుటి 3, పుట 294, సయీద్ బిన్ జైద్ వ మిన్ బని అద్ది బిన్ కఅబ్ బిన్ లువ్వి, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ లిబ్నాన్ 1990).

| ఇమామ్ వాఖ్యములు | “ముస్లిములు పవిత్ర ఖుర్‌ఆన్‌ను సంపూర్ణముగా ఆచరించనంత వరకు వారెలాంటి అభివృద్ధి సా ధించరు” (మల్ఫూజాత్ సంపుటి 4 పుట 379) |
|---|---|

దుఆ ఆశించువారు: *Mahmood Ahmad Babu sb, Ameer Zila, Mahaboob Nagar, (Telangana)*

| ఇమామ్ వాఖ్యములు | “ఇస్లాం నిజమైన విజ్ఞానమును ప్రసా దించును. తద్వారా మానవుని నేర జీవితము మృతి చెందును” (మల్ఫూజాత్ సంపుటి 4 పుట 344) |
|---|---|

దుఆ ఆశించువారు: *Muhammad Nazeer Ahmad sb, Ameer Zila warangal, (Telangana)*

హజ్రత్ ఉమర్ రజి ఖిలాఫత్ కాలంలో సిరియాలో యుద్ధం జరుగుచున్నప్పుడు హజ్రత్ సయీద్ బిన్ జైద్ రజి, హజ్రత్ అబూ ఉబైదహ్ రజి ఆధ్వర్యంలో కాలినడకన వెళ్ళే సైన్యానికి నాయకత్వం వహించారు. డెన్మార్క్‌ను చుట్టు ముట్టినప్పుడు అదే విధముగా యన్మార్క్‌తో జరిగిన భీకర యుద్ధంలో ఎంతో వీరత్వంతో, ధైర్యముతో యుద్ధం చేశారు. యుద్ధ మధ్యలో హజ్రత్ సయీద్ బిన్ జైద్ రజి ను డెన్మార్క్‌కు గవర్నర్‌గా నియమించగా, వారు వెంటనే మీరు జిహాద్ చేస్తుండగా, నేను జిహాద్ నుండి దూరముగా ఉండడం నా నుండి కాని పని. కావున నా ఈ లేఖ మీకు అందిన వెంటనే మరొకరిని మీరు గవర్నర్‌గా ఇక్కడికి పంపించండి. నేను త్వరగా మీ వద్దకు చేరుకొని యుద్ధంలో పాల్గొంటానని అబూ ఉబైదహ్ రజికు ఒక లేఖ వ్రాసిపంపారు. ఫలితముగా హజ్రత్ అబూ ఉబైదహ్ రజి తప్పని పరిస్థితులలో జైద్ బిన్ అబూ సుఫ్యాన్ రజిను గవర్నర్‌గా నియమించగా, హజ్రత్ సయీద్ బిన్ జైద్ రజి మరల యుద్ధంలో పాల్గొన్నారు.

(రోషన్ సితారే, రచయిత గులాం బారి సైఫ్ సంపుటి 2, పుట 164) ( సీరతుస్సహాబ సంపుటి 2, పుట 138, హజ్రత్ సయీద్ బిన్ జైద్ రజి దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్).

హజ్రత్ సయీద్ బిన్ జైద్ రజి కాలంలో అనేక విప్లవాలు తలెత్తాయి. రెండు పదుల సంఖ్యల పరస్పర యుద్ధాలు జరిగాయి. అయినా కూడ వారు తమ నిష్టాపరత, విజ్ఞత వలన అన్ని రకాల అలజడుల నుండి దూరమున్నారు. పైగా వారు ఎవరి గురించి అయిన ఏదేని అభిప్రాయమును కల్గియున్నచో నిస్సంకోచముగా అలస్యము చేయకుండా దానిని వారు బహిర్గత పర్చేవారు. హజ్రత్ ఉస్మాన్ రజి అమరులైనప్పుడు హజ్రత్ సయీద్ బిన్ జైద్ రజి సహజముగా కూఫాలోని మస్జిద్‌లో ఇలా అనేవారు. మీరు ఉస్మాన్ రజితో వ్యవహరించిన వ్యవహారము వలన ఒకవేళ ఉహద్ పర్వతము చలించినను ఆశ్చర్యపోవలసినదేమి లేదు.

(సీరతుస్సహబ, సంపుటి 2, పుట 139)

అదే విధముగా ఒక రోజు కూఫా మస్జిద్‌లో ముఘైరహ్ బిన్ షుఅబ రజి హజ్రత్ అలీని గూర్చి చెడుగా మాట్లాడం జరిగింది. అందుకు హజ్రత్ సయీద్ బిన్ జైద్ రజి ఇలా అన్నారు. ఓ ముఘైరహ్ బిన్ షొఅబ్! ఓ ముఘైరహ్ బిన్ షొఅబ్! ఓ ముఘైరహ్ బిన్ షొఅబ్! రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెల్పుచుండగా నేను విన్నాను. పది మంది స్వర్గానికి వెళ్ళుతారు వారిలో హజ్రత్ అలీ రజి కూడ ఒకరు.

( రోషన్ సితారే, గులాం బారి సైఫ్, సంపుటి 2, పుట 165)

హజ్రత్ సయీద్ బిన్ జైద్ రజి దుఆల ఆమోదిత భాగ్యమును కల్గిన యున్నవారు. ఒకసారి వారిపై భూమిని కబ్జా చేశారని ఆరోపణ చేయడం జరిగింది. ఆ వివరణ ఇలా గలదు. హజ్రత్ సయీద్ బిన్ జైద్ గారి భూమి ప్రక్కనే ఉర్వత్ బిన్త్ ఓవైసి అనే మహిళకు చెందిన భూమి ఉండేది. ఆ మహిళ హజ్రత్ ముఆవియా నియమించిన మదీనా గవర్నర్ అయినటు వంటి మర్వాన్ బిన్ హకమ్ వద్ద సయీద్ దౌర్యన్యం చేస్తూ నా భూమిని ఆక్రమించాడని ఫిర్యాదు చేసింది. మర్వాన్ వాస్తవాన్ని తెలుసుకొనుటకు ఒక కమిటిని నియమించగా, వారితో హజ్రత్ సయీద్ ఎవరైన దౌర్జన్యము చేస్తూ ఒక గజం భూమిని ఆక్రమించినను ప్రళయ దినమున వారి మెడకు ఏడు భూములకు తగిన బరువును వ్రేలాడదీయబడును అని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తెల్పుచుండగా విన్న తరువాత కూడ నేను ఇలాంటి తప్పు చేయుదునని మీరు భావిస్తున్నారా? అని వారికి సమాధానము నిచ్చారు. ఆ తరువాత వారిట్లు దుఆల చేశారు. ఓ అల్లాహ్! ఒకవేళ ఉర్వా అబద్దమాడుచున్నచో ఆమే చూపు మందగించునంత వరకు నీవు ఆమేకు మరణంను ఇవ్వకుము. ఆపై ఆమే బావినే ఆమే సమాధిగా మార్చుము అని దుఆ చేశారు. కావున మరల ఇలా వ్రాయబడింది. ముందుగా ఉర్వా తన చూపును కోల్పోయింది. ఆ తరువాత ఒకరోజు నడుస్తుండగా ఆమే బావిలోనే ఆమే పడి మృతి చెందినది. ఆ తరువాతనే ఈ సామేత పుట్టుకొచ్చింది. మదీనా వారు ఇలా పలికేవారు. అ అమాక ల్లాహ్ కమా అఅమి ఉర్వత అనగా ఏ విధముగానైతే అల్లాహ్ ఉర్వాను అంధురాలిని చేసెనో అదే విధముగా అతడు నిన్ను కూడ అంధుడిని చేయుగాకా!.

(ఉసదుల్ ఘాబా ఫి మఅరుఫతు స్సహాబ సంపుటి 2, పుట 477, సయీద్ బిన్ జైద్, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 2003) (రోషన్ సితారే, గులాం బారి సైఫ్ సంపుటి 2, పుట 164–165)

హజ్రత్ సయీద్ బిన్ జైద్ రజి 50 లేదా 51వ హిజ్రిలో సుమారు 70 సంవత్సరాల వయస్సులో జుమా రోజున మృతి చెందారు. మరి కొన్ని కథనాలను అనుసరించి వారు మృతి చెందునాటికి 70 సంవత్సరాలకు పైబడి యున్నారు. మదీనా సమీపంలో ఉన్నటు వంటి అఖీఖ్ అనే ప్రాంతములో వారి శాశ్వత నివాసం గలదు. అరబ్ ప్రాంతంలో అఖీఖ్ అనే పేరుతో అనేక లోయలు గలవు. వాటిలో మదీనాకు సమీపంలో ఉన్నటు వంటి లోయ చాలా ముఖ్యమైనది. ఆ లోయ మదీనాకు చెందిన నైరుతి భాగం నుండి ఈశాన్యం వరకు వ్యాపించి ఉన్నది. ఆ లోయలోనే మదీనాకు చెందిన అనేక లోయలు వచ్చి కలుస్తాయి. మొత్తానికి హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ జుమా కోసం సిద్ధము అవుచుండగా, హజ్రత్ సయీద్ గారి మరణవార్త తెలిసింది. ఫలితముగా వారు జుమాకు వెళ్ళకుండా వెంటనే అఖీఖ్ ప్రాంతానికి వెళ్ళారు. హజ్రత్ సఅద్ బిన్ అబీ వఖాస్ వారి దేహానికి స్నానం చేయించగా, ప్రజలు వారి పార్థీవ దేహాన్ని భుజాలపై మోసుకుంటూ మదీనాకు తీసుకవచ్చారు. ఆ తరువాత హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ జనాజ నమాజ్‌ను చదువించారు. మదీనాలోనే వారిని సమాధి చేశారు.

(ఉసదుల్ ఘాబా ఫి మఅరుఫతుస్సహాబ సంపుటి 2, పుట 478, సయీద్ బిన్ జైద్ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ లిబ్నాన్ 2003) ( సీరతుస్సహాబ సంపుటి 2, పుట 138, హజ్రత్ సయీద్ బిన్ జైద్ రజి ప్రచురణ దారే ఇషాఅత్ కరాచి)(ఫ్రాంగ్ సీరత్, పుట 204, జవార్ అకాడమి, కరాచి, 2003).

మరొక కథనము ప్రకారము హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ రజి హజ్రత్ సయీద్ బిన్ జైద్ రజి మరణవార్త వినగానే జుమా నమాజ్‌కు వెళ్ళుటకు సిద్ధముగా ఉన్న వారు జుమా నమాజ్‌కు వెళ్ళకుండా వారిని చూచుటకు వెళ్ళారు, వారి దేహానికి స్నానం చేయించారు. సువాసనను చల్లించారు. ఆపై వారి జనాజ నమాజ్‌ను చదువించారు. కాని ఆయిషా బిన్త్ సఅద్ రజి ఇలా తెల్పుచున్నారు. హజ్రత్ సయీద్ బిన్ జైద్ రజికు హజ్రత్ సఅద్ బిన్ వఖాస్ రజి స్నానం చేయించారు. సువాసనను చల్లారు. ఆ తరువాత వారు తమ ఇంటికి వెళ్ళి స్వయముగా స్నానం చేసి ఇంటి నుండి బయటికి వచ్చి హజ్రత్ సయీద్ బిన్ జైద్‌కు స్నానం చేయించి నందుకు నేను స్నానం చేయలేదు. కేవలం ఎండ తీవ్రముగా ఉండడం వలనే నేను స్నానం చేశాను అని తెల్పినారు. హజ్రత్ సయీద్ బిన్ జైద్ రజి గారి జనాజ నమాజ్‌ను హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ రజి చదువించారు. హజ్రత్ సఅద్ బిన్ అబీ వఖాస్ రజి మరియు అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ రజి ఇరువురు సమాధిలోకి దిగారు, ఆపై వారి దేహాన్ని సమాధిలోకి దించి పూడ్చివేశారు.

(ఉసదుల్ ఘాబా ఫి మఅరుఫతుస్సహాబ, సంపుటి 2, పుట 478, సయీద్ బిన్ జైద్ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ లిబ్నాన్ 2003) (సేకరణ సీరతుస్సహాబ, సంపుటి 2, పుట 138, హజ్రత్ సయీద్ బిన్ జైద్ రజి ప్రచురణ దారే ఇషాఅత్ కరాచి)

హజ్రత్ సయీద్ బిన్ జైద్ రజి వివిధ సమయాలలో కలిపి మొత్తానికి 10 వివాహాలు చేసుకున్నారు. వారి ద్వారా వారికి 13 మంది కొడుకులు, 19 మంది కుమార్తెలు జన్మించారు.

(అత్తబ్ఖాతుల్ కుబ్రా లి ఇబ్నే సఅద్ సంపుటి 2, పుట 292, సయీద్ బిన్ జైద్ వ మిన్ బని అద్ది బిన్ కఅబ్ బిన్ లువ్వి దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ లిబ్నాన్ 1990) (సీరతుస్సహాబ, సంపుటి 2, పుట 140, హజ్రత్ సయీద్ బిన్ జైద్ రజి ప్రచురణ దారే ఇషాఅత్ కరాచి).

ప్రస్తావించబడుచున్న అనుచరుని పేరు హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ రజి. వీరిని గూర్చి ఈ రోజు కొద్దిగా ప్రస్తావించెదను. హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ రజి గారి పేరు మూర్ఖత్వపు కాలంలో అబ్దే అమ్రూగా పిలువబడేది. మరొక కథనము ప్రకారం అబ్దుల్ కాబా అని పిలువబడేది. ఇస్లాంను స్వీకరించిన తరువాత ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం

వారి పేరును అబ్దుర్రహ్మాన్‌గా మార్చినారు. వీరు బనూ జహెరా బిన్ కలాబ్ తెగకు చెందిన వారు.

(అత్తబ్ఖాతుల్ కుబ్రా సంపుటి 3, పుట 92, అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్, ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1990).

సహాలా బిన్త్ ఆసిమ్ ఇలా ఉల్లేఖించారు: హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ రజి తెల్లటి అందమైన కనులు కల్గి ఉండేవారు. పొడుగాటి కను రెప్పలు, పొడుగాటి ముక్కు, ముందు భాగంలోని పై దవడకు మధ్యలో ఉన్నటువంటి దంతాలు పొడువుగాను ఉండేవి. చెవుల క్రింది వరకు వెంట్రుకలు ఉండేవి. పొడుగాటి మెడ, పిడికిల్లు గట్టిగా, వ్రేల్లు మందముగా ఉండేవి. (అల్ ఇస్తియాబ్ సంపుటి 2పుట 847, అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ ప్రచురణ దారుల్ జీల్ బెహ్‌రూత్)

ఇబ్రాహీం బిన్ సఅద్ తన తండ్రిని ఆధారము చేసుకొని ఈ విధముగా తెల్పినారు. హజ్రత్ అబ్దుర్రహ్మాన్ రజి గారు మధ్య ఎత్తుగా, తెలుపు ఎరుపు రంగుల కలయికతో, సున్నితమైన చర్మము, వెంట్రుకలకు రంగులు వేసుకునే వారు కాదు. వారిని గూర్చి మరల ఇలా చెప్పుకునే వారు కొద్ది మేరకు కుంటితనం ఉండేది. ఈ కుంటితనం ఉహద్ యుద్ధం తరువాత వచ్చింది. ఎందుకనగా ఉహద్ యుద్ధంలో వారికి చాలా గాయాలైనాయి.

(అల్ అసాబా ఫిత్తమీజ్ సంపుటి 4, పుట 292, అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1995).

హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ రజి కూడ స్వర్గములోకి ప్రవేశించుతారని ఈ ప్రపంచములోనే శుభవార్తను పొందిన 10 మంది అనుచరులలో ఒకరు. ఖిలాఫత్ ఎన్నిక కొరకు ఏర్పాటు చేయబడిన ఆరుగురు కమిటి సభ్యులలో వీరు కూడ ఒకరు. వారిని గూర్చి హజ్రత్ ఉమర్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మృతి చెందునప్పుడు వీరందరి పట్ల సంతృప్తిని వ్యక్త పరిచారని కూడ తెలిపారు.

(అల్ అసాబ ఫిత్తమీజ్ సంపుటి 4, పుట 290, అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1995)

హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ రజి ఏనుగుల సంవత్సరం తరువాత 10 సంవత్సరాలకు జన్మించారు. హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ రజి మూర్ఖత్వపు కాలంలోనే తమపై మధ్యపానాన్ని నిషేదం చేసుకున్న కొద్ది మందిలో ఒకరు. హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ ప్రారంభములో ఇస్లాం స్వీకరించిన 8 మందిలో ఒకరు. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం దారే అర్కమ్‌ను ప్రచార కేంద్రముగా ప్రకటించక ముందే వీరు హజ్రత్ అబూబకర్ గారి ప్రచారం వలన ఇస్లాంను స్వీకరించారు. హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ ఎబిసీనియా వైపు వెళ్ళినటు వంటి రెండు ప్రస్థానములలో పాల్గొన్నారు.

(రోషన్ సితారే, పుట 103-104) (అత్తబ్ఖాతుల్ కుబ్రా లి ఇబ్నే సఅద్ సంపుటి 3, పుట 92, అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ )

సహి బుఖారిలో ఇలా కథనము గలదు. హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ రజి ఇలా తెల్పినారు: మేము మదీనాకు చేరుకున్న తరువాత రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నన్ను మరియు హజ్రత్ సఅద్ బిన్ రబీఇలను సోదరులుగా చేసెను. అప్పుడు సఅద్ నాతో ఇలా అన్నారు. నేను అన్సార్‌లలోనే ధనవంతుడను. సఅద్ బిన్ రబీఇ ప్రస్తావనలో కూడ ఈ కథనమును ప్రస్తావించడం జరిగింది. అయినా కూడ ఇక్కడ కొద్ది మేరకు ప్రస్తావించెదను. కావున నేను నా ధనములో నుండి సగం ధనాన్ని నీకు పంచిపెట్టుతాను. నా ఇరువురు భార్యలలో నీకు నచ్చిన వారిని నేను విడాకులు ఇచ్చెదను. వారి నిర్ణయిత సమయం పూర్తి కాగానే నీవు ఆమెను వివాహం చేసుకొనుము అని తెలిపెను. ఇది విని అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ హజ్రత్ సఅద్‌తో అల్లాహ్ మీ కుటుంబములో, నీ ధనములో శుభములు కల్గించుగాక! నాకు అలాంటి ఏ అవసరం లేదు అని తెలిపి, నేను వ్యాపారం చేసుకోవడానికి సమీపంలో ఏదైన సంతా ఉన్నదా? అని అడిగి తెలుసుకొనెను. అందుకు హజ్రత్ సఅద్ ఖైన్‌ఖ సంత జరుగుతుంది అని సమాధాన మిచ్చెను. ఈ విషయం తెలుసుకున్న అబ్దుర్రహ్మాన్ గారు ఉదయం వేళ సంతకు వెళ్ళేవారు, తన వ్యాపారం చేసుకొని వచ్చేవారు. అక్కడ వారు పన్నీర్ మరియు నెయ్యికి చెందిన వ్యాపారం చేసి తిరిగి సఅద్ ఇంటికి చేరుకునే వారు. అలా ప్రతి రోజు వారు సంతకు వెళ్ళేవారు, వ్యాపారం చేసేవారు, లాభమును గడించి ఇంటికి చేరుకునేవారు. కొన్ని రోజుల తరువాతనే ఒక రోజు అబ్దుర్రహ్మాన్ రాగా వారిపై జాఫ్రాన్ చల్లి ఉండడాన్ని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం చూశారు. అందుకు హుజూర్ (స) వారితో నీవు వివాహం చేసుకున్నవా? అని అడిగారు. ప్రతి సమాధానముగా అవును అని తెల్పిరి. హుజూర్ (స) ఎవరితో వివాహం చేసుకున్నావు? అని మరల అడిగారు. అందుకు వారు అన్సార్‌కు చెందిన ఒక మహిళతో అని సమాధానమిచ్చారు. ఎంత మెహ్‌రును చెల్లించావు అని మరల హుజూర్ (స) ప్రశ్నించగా, ఒక గుర్జకు సమానపు బంగారము లేదా ఒక బంగారపు గుర్జ అని సమాధానమిచ్చెను. అప్పుడు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారు వారితో ఒక మేకతోనైన వలీమా విందు చేయమని సూచించారు.

( సహి బుఖారి కితాబుల్ బుయూ బాబ్ ఖౌలల్లాహ్ తాల వ అహలల్లాహు బైఇ హదీస్ 2048-2049)

హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ మరల ఇలా తెల్పినారు. నేను ఏ రాయిని ఎత్తిన కూడ దాని క్రింద బంగారము లేదా వెండిని పొందే స్థాయికి చేరుకున్నాను. అనగా వ్యాపారంలో అంతటి శుభములు కలిగాయి.

(అత్తబ్ఖాతుల్ కుబ్రా లి ఇబ్నే సఅద్ సంపుటి 3, పుట 93, అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1990)

హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ బదర్ యుద్ధముతో పాటు ఇతర అన్ని యుద్ధాలలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలసి పాల్గొన్నారు. (అత్తబ్ఖాతుల్ కుబ్రా లి ఇబ్నే సఅద్ సంపుటి 3, పుట 95, అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1990)

బదర్ యుద్ధములో జరిగిన ఒక ఘటనను గూర్చి తెల్పుచూ హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ రజి గారు ఇలా తెల్పినారు. నేను బదర్ యుద్ధం కొరకు సైనికుల వరసలో నిలబడి యున్నాను. ఆ సమయంలో నేను నా కుడి ఎడమల వైపు చూసుకొనగా, ఇద్దరు పిన్న వయస్కులైన ఇద్దరు అన్సార్ యువకులను చూశాను. అప్పుడు నేను వీరికంటే పెద్ద వయస్సువారు, దృఢత్వంగా ఉన్నవారు నా ప్రక్కన ఉన్నచో ఎంత బాగుండును అని భావించసాగాను. ఇంతలోనే వారిలో ఒకరు నా చెతిని పట్టుకొని పిన్నాన్న మీరు అబుజహల్‌ను గుర్తుపట్టగలరా? అని ప్రశ్నించెను. అందుకు నేను ఓ కుమారుడా! అతనితో నీకు ఏం పని? అని అడిగాను. అందుకు ఆ నవ యువకుడు అతడు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను దూషించేవాడని నాకు తెలిసింది. ఎవరి చేతిలో నా ప్రాణము ఉన్నదో ఆ దేవుని ప్రమాణం! ఒకవేళ నేను అతనిని చూసినచో మా ఇరువురిలో ఎవరి కాలం చెల్లినదో వారు మరణించకుండానే నా చూపులు అతని నుండి మరల్చుకోలేను. అతని ఉద్రేక్రమును చూసి ఆశ్చర్యమేసింది. మరల అబ్దుర్రహ్మాన్ ఇలా తెల్పినారు: మరల రెండవ నవ యువకుడు కూడ నన్ను అలాగే ప్రశ్నించెను. కొద్ది సమయంలో అబుజహల్ తన సైన్యంలో తిరుగుచుండగా కనిపించెను. అప్పుడు నేను వారితో మీరు ఎవరిని గూర్చి నన్ను అడిగారో మీ ఆ మిత్రుడు అతడే అని వారికి నేను చేతిని పెత్తి చూపించాను. వినడమే ఆలస్యం వారు ఇరువురు తమ ఖడ్గాలను చేత పట్టుకొని మెరుపు దాడిచేసినట్లుగా ఒక్కసారి అతనిపై దాడిచేశారు. ఎంతగా దాడిచేశారనగా చివరికి అతని ప్రాణాలు గాలిలో కలిసిపోయాయి. ఆ తరువాత వారు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి చేరుకొని జరిగిన విషయం తెలియజేశారు. అందుకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మీ ఇరువురిలో ఎవరు అతనిని హతమార్చారు అని ప్రశ్నించగా, ఇరువురు నేను అతనిని హతమార్చాను అని సమాధానమిచ్చారు. అందుకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మీరు మీ ఖడ్గాలను తూడ్చి శుభ్రము చేసుకున్నారా? అని ప్రశ్నించగా, లేదు అని సమాధానమిచ్చారు. హుజూర్ (స) ఆ ఖడ్గాలను చూసి మీరు ఇరువురు అతనిని హతమార్చారు అని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నిర్ధారించారు. ఆపై అతని యుద్ధ సంపదను ముఆజ్ బిన్ అమ్రూ

బిన్ జమూహ్‌కు చెందును అని ప్రకటించారు. వారి ఇరువురి పేర్లు ముఆజ్‌లు. ముఆజ్ బిన్ అఫ్రా మరియు ముఆజ్ బిన్ అమ్రూ బిన్ జమూహ్. ఇది బుఖారికి చెందిన కథనము.

అబూజహల్ హత్యా ఉదాంతము గతంలో కూడ వివరించడం జరిగింది. మరల కూడ ఇక్కడ వివరించెదను. కొన్ని కథనాలలో అఫ్రా యొక్క ఇద్దరు కుమారులు ముఅవ్విజ్ మరియు ముఆజ్‌లు అబూజహల్‌ను కొన ఊపిరికి చేర్చగా, తరువాత హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ మస్‌వూద్ అతని తలను మెడ నుండి వేరు చేసెను. ఇమాం ఇబ్నే హజర్ మాత్రం ముఆజ్ బిన్ అమ్రూ మరియు ముఆజ్ బిన్ అఫ్రాల తరువాత బహుశా ముఅవ్విజ్ బిన్ అఫ్రా కూడ దాడి చేసి ఉండవచ్చును అని అభిప్రాయమును వ్యక్తపరిచెను. ఈ విషయము కూడ షరహ్ బుఖారిలోని ఫతహుల్ బారిలో పొందు పర్చబడింది.

(సహి బుఖారి, కితాబుల్ ఫర్జుల్ ఖమ్స్ బాబ్ మన్ లం యక్మిస్ అల్ అస్లబ్ హదీస్ 3141, కితాబుల్ మఘాజి, బాబ్ ఖతల్ అబి జహల్ హదీస్ 3961–3962) ఫతహ్ బారి వివరణ బుఖారి సంపుటి 7, పుట 295–296, మక్తబతుల్ సలఫియత్).

ఈ ఘటణను గూర్చి వివరిస్తూ హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహుతాలా అన్‌హు ఈ విధముగా తెల్పినారు. వారు ఇట్లు తెల్పినారు: అబూ జహల్ మక్కాలోని కుటుంబాలన్నింటికి నాయకుడు, అవిశ్వాసుల సైన్యానికి సైన్యాధిపతి. బదర్ యుద్ధంలో తన సైన్యాన్ని చక్కదిద్దుతున్నప్పుడు అబ్దుర్రహ్మాన్‌బిన్ ఔఫ్ వంటి అనుభవం కల్గిన నాయకులు ఇలా ఆలోచించసాగారు. నేను నా కుడి ఎడుమల వైపు 15 సంవత్సరాల వయస్సు కల్గినటు వంటి ఇద్దరు నవ యువకులను చూశాను. నేను వారిని చూసి ఇలా అనుకున్నాను. ఈ రోజు నా మనస్సులో రగులుతున్న కోపాన్ని బహిర్గతం చేసే అదృష్టం నాకు లేదు. దురదృష్టం కొద్ది ఈరోజు నా ఇరువైపుల అనుభవం లేని నవ యువకులు ఉన్నారు. పైగా వారు అన్సార్ తెగకు చెందినవారు. వారికి యుద్ధం అంటే ఏమిటో కూడ తెలియదు. హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ మరల ఇలా వ్రాసారు: హజ్రత్ అబ్దుర్రహ్మాన్ మరల ఇలా తెలిపెను. నేను ఆ ఆలోచనలలోనే ఉండగా, కుడివైపు నాకు ఒక మోచేయి తగిలింది. బహుశా కుడి వైపు ఉన్నటు వంటి ఆ నవ యువకుడు ఏదో చెప్పాలని చూస్తున్నాడని నేను భావించాను. నేను అతని వైపు ముఖము త్రిప్పినాను. అతడు నాతో పిన్నాన కొంచం క్రింది వంగి నా మాట విను. నేను నీ చెవిలో ఒక విషయం చెప్పాలని అనుకుంటున్నాను, దానిని అటు వైపు ఉన్న వారు ఎవరు వినకూడదని భావిస్తున్నాను అని అన్నాడు. మరల అబ్దుర్రహ్మాన్ ఇలా తెల్పినారు: నేను నా చెవిని అతని వైపు వంచగా, అతడు నాతో పిన్నాన! రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను చాలా బాధలకు గురి చేసిన అబూ జహల్ ఎక్కడ ఉన్నడో నీకు తెలుసునా?. అతనిని చంపివేయాలని నా మనస్సు తహతహలాడుతుంది అని అడిగెను. మరల అబ్దుర్రహ్మాన్ ఇట్లనిరి. నేను అతని మాటలు వినడం పూర్తికాక ముందే నా ఎడుమ వైపు మోచేయి తగిలింది. ఫలితముగా నేను నా ఎడుమ వైపు ఉన్నటు వంటి నవ యువకుడి వైపు వంగినాను. ఆ ఎడుమ వైపు ఉన్నటు వంటి నవ యువకుడు కూడ ఆ విషయాన్నే అడిగాడు. అనగా పిన్నాన! రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను చాలా బాధలకు గురి చేసిన అబూ జహల్ ఎక్కడ ఉన్నడో నీకు తెలుసునా?. అతనిని చంపివేయాలని నా మనస్సు తహతహలాడుతుంది అని అడిగెను. హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ మరల ఇట్లనిరి: నేను ఒక అనుభవజ్ఞుడనైన సైనికుడినే అయినప్పటికి, అనుభవజ్ఞుడైన మరియు ఖురైష్‌ల సైన్యానికి న్యాయకత్వం వహిస్తూ సైన్యం మధ్యలో ఉన్నటు వంటి అబూ జహల్‌ను హతమార్చగలను అనే ఆలోచనయే నా మనస్సుకు వచ్చేది కాదు. నేను చేతి వ్రేళ్ళను ఎత్తి ఒకే సారి ఇరువురు నవ యువకులకు ఆ సైన్యం మధ్యలో రక్షక కవచం, తలకు మకుటంను ధరించినటు వంటి ఆ వ్యక్తియే అబూజహల్ అని, అతని ముందు బలమైన, ధైర్యవంతులైన సైన్యాధికారులు ఖడ్గాలు చేత పట్టుకొని ఉన్నారు చూడుము అని చూపాను. ఇలా చెప్పడంలో నా ఉద్దేశమేమనగా, మీలాంటి అనుభవం లేని నవ యువకులకు ఇది సాధ్యము కాదని వారికి చెప్పాలని భావించాను. కాని అబ్దుర్రహ్మాన్ మరల ఇట్లనిరి. వారికి చూపుతున్నటు వంటి వ్రేలు ఇంకా క్రిందికి దించక ముందే గ్రద్ద పిచుకలపై దాడి చేసినట్లుగా, ఆ ఇద్దరు అన్సార్ నవ యువకులు అవిశ్వాసుల సైన్యపు వరసలను చీల్చుతూ అబూ జహల్ వద్దకు వేగంగా పరిగెత్తారు. అబూ జహల్ ముందు అతని కుమారుడు అక్రమా కూడ ఉన్నాడు. అతడు కూడ ధైర్యవంతుడు, అనుభవం ఉన్నటు వంటి సైన్యాధికారి. కాని ఈ అన్సార్ యువకులు వీరు ఎందుకు వస్తున్నారని ఎవరు ఊహించని వేగంతో ముందుకు పరుగెత్తి చూస్తుండగానే అబూ జహల్‌పై దాడి చేయడం కోసం అతని అంగరక్షకుల వద్దకు అవిశ్వాసుల సైన్యపు వరసలను చీల్చుతూ చేరుకున్నారు. చేతిలో ఖడ్గాలు ఎత్తి పట్టుకొని నిలబడిన అతని అంగరక్షకులకు ఖడ్గాలను క్రిందికి తీసుకవచ్చే సమయాన్ని కూడ ఇవ్వలేదు. కేవలం ఒకే ఒక అంగరక్షకుడి ఖడ్గం క్రిందికి వంగినది. ఫలితముగా ఒక అన్సార్ యువకుడి భుజము తెగిపోయింది. కాని ప్రాణాలు అర్పించడం సులువుగా భావించేవారికి భుజం తెగిపోవడం ఎలా అటంకం అగును. కొండపై నుండి రాల్లు క్రిందికి దొర్లినట్లుగా ఆ ఇద్దరు నవ యువకులు అంగరక్షకులపై ఒత్తిడి పెంచుతూ అబూ జహల్‌పై మెరుపు దాడి చేశారు. యుద్ధం ప్రారంభం కాక ముందే ఖురైష్‌ల సైన్యాధికారిని నేల కూల్చారు. హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ మస్‌వూద్ ఇలా తెల్పినారు: యుద్ధం ముగిసిన తరువాత కొన ఊపిరితో క్రింద పడి కొట్టుమిట్టాడుతున్న అబూజహల్ వద్దకు నేను చేరుకున్నాను. నీ పరిస్థితి ఎలా ఉంది? అని నేను అతడిని అడిగాను. అందుకు అతడు నేను చనిపోవుచున్నాను. కాని కోరిక తీరకుండానే ఈర్ష్యతో చనిపోతున్నాను. ఎందుకనగా చావు పెద్ద సమస్య కాదు. కాని విచారకరమైన విషయమేమనగా నా కోరిక నెరవేరకుండానే అన్సార్ తెగకు చెందిన ఇద్దరు పిన్న వయస్కులైన నవ యువకులు నన్ను నేలకూల్చారు. మక్కా వారు అన్సార్‌లను చాలా చులకనగా చూసేవారు. అందుకే అతడు చాలా విచారనతో తన ఆవేదనను విన్నవించుకొనెను. అన్సార్‌కు చెందిన ఇద్దరు నవ యువకులు నన్ను చంపారనే బాధతోనే నేను చచ్చిపోతున్నాను. మరల అతడు అనగా అబూజహల్ అతనితో అనగా అబ్దుల్లాహ్ బిన్ మస్‌వూద్‌తో చాలా బాధగా ఉన్నది. కావున నీ ఖడ్గముతో నా తలను ఒక్కసారిగా నరికివేసి నాకు ఉపకారం చేయుము అని ప్రాదేయపడెను. కాని సైన్యాధ్యక్షుడికి గుర్తుగా అతని మెడను పొడువుగా నరికి వేస్తారు. కావున నీవు కూడ నా మెడను పొడువుగానే నరికివేయుము. అబ్దుల్లాహ్ బిన్ మస్‌వూద్ తన బాధను దూరం చేయడం కోసం అతని తల నరకడం కోసం సిద్ధపడెను, కాని తలను మెడపై భాగంలోనే నరికివేసెను. ఒక విధముగా చనిపోతూ కూడ తన మెడను పొడువుగా నరికి వేయాలనే కోరికను కూడ నెరవేర కుండానే ఈర్ష్యతో చనిపోయాడు.

(తఫ్సీరే కబీర్ సంపుటి 8, పుట 100–101)

త్యాగాల విషయంలో ప్రస్తావించడం జరిగింది. ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పట్ల పిల్లలలో కూడ ప్రేమాభిమానాలు ఏ స్థాయిలో ఉన్నాయో చూడండి. ఏ విధముగా వారు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి శత్రువులతో ప్రతికారం తీర్చుకొనుటకు ప్రయత్నించేవారో తెల్పునట్టి సందర్భములో హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ ఈ ఘటనను ప్రస్తావించారు.

ఈ ఘటన గతంలో కూడ ఒకటి రెండు సార్లు ప్రస్తావించడం జరిగింది. కాని మొత్తానికి ఈ త్యాగాలు, అభిమానాలు, ప్రేమలు. ఇవన్ని ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పట్ల వారు చూపించారు. అందుకే వారికి వారి ప్రాణాల పట్ల ఎలాంటి ఆసక్తి లేకుండెను. హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ గారి ప్రస్తావన కొంత మిగిలియున్నది తరువాత ప్రస్తావించెదను. ఇన్షా అల్లాహ్.....

**నూరుల్ ఇస్లాం శాఖ:**

**అహ్మదియ్య ముస్లిం జమాఅత్‌ను గూర్చి సరైన వివరాలు తెలుసుకోవడం కోసం మీరు ఈ క్రింది టోల్ ఫ్రీ నెంబర్‌ను సంప్రదించగలరు.**

**టోల్ ఫ్రీ నెంబర్: 1800 103 2131**

**సంప్రదించు సమయం: ప్రతిరోజు ఉదయం 08:30 నుండి రాత్రి 10:00 వరకు. (ప్రతి శుక్రవారం సెలువు).**

## జీవితాంకిత ప్రాముఖ్యత, జామిఅ అహ్మదియ్యలో విద్యాభ్యాస శుభములు

అనగా మీలో కొందరు ఒక సంఘముగా ఏర్పడి ప్రజలను ఉత్తమత్వము వైపు ఆకర్షించి ఉత్తమత్వమును నేర్పి దౌష్ట్యము నుండి దూరముగా నుండు నట్లు చేయవలెను. ఇట్టి వారికే విజయము చేకూరును. (ఆలె ఇమ్రాన్: 105)

అనగా దేవుని కొరకు అంకితమగుట, దేవుని ఇష్టముకై తన ఇష్టమును వీడుటయే ఇస్లాం.

దేవుని కొరకు సర్వమును అంకితము చేసినవారే అతన్ని ప్రేమింతురు.

అల్లాహ్‌ను ఆరాధించుట, సర్వము అతనికే అంకితము చేయుట మానవ జీవిత జన్మ ఉద్దేశము. మరో రకంగా దేవుని కొరకు జీవితమును అంకితము చేయుట అని అనవచ్చును. ప్రతి యుగములో ఈ దైవ అంకిత ప్రాముఖ్యత, అవసరము యుండెను. అవతరించిన సందేశహరులందరు జీవితము అంకితము చేసిన వారే. వారు దైవాంకిత సజీవ రూపములను నెలకొల్పి బలిదానము, త్యాగ ఉత్తేజమును మానవుల హృదయములలో గట్టిగా నెలకొల్పిరి. తద్వారా మానవుడు తన ప్రియమైన ప్రాణమును త్యాగము చేయుటకు కూడ వెనుకాడలేదు.

శ్రోతలారా! జీవితము అంకితము చేయు ఆరంభము దేవుని ఈ ఆజ్ఞ أَلَسْتُ بِرَبِّكُمْ తో అయ్యెనని పవిత్ర ఖుర్‌ఆన్ ద్వారా తెలియును. ఇటుల తన ప్రేమపూర్వక భావమును మానవుని హృదయములో ఏర్పరచి ఆ భావమును పెంపొందించుటకు తన ప్రతినిధి హజ్రత్ ఆదమ్‌ను భూమికి పంపెను. వారు దేవుని పిలుపును స్వీకరించిరి. అల్లాహ్ ప్రేమలో నిమగ్నమై తన పూర్తి జీవితమును అంకితము చేసిరి. ఇటులనే అబుల్ అన్బియా హజ్రత్ ఇబ్రాహీమ్ అలైహిస్సలాం ఈ మార్గములో ఎంతటి గొప్ప త్యాగములు సమర్పించిరనగా ప్రపంచము మనుగడ సాగించునంత వరకు వారి కొరకు దయానుగ్రహ ప్రార్థనలు చేయుట విశ్వాసుల సమూహముపై విధించబడెను. అల్లాహ్ ఆదేశము మేరకు తమ ప్రియమైన సతీమణి, గారాల కుమారుని జీవితము, మరణమును లెక్క చేయకుండా నీరు, నీడ లేని ఎడారి ప్రాంతములో వదులటయే కాక సంపూర్ణ విశాల హృదయముతో وَجَّهْتُ وَجْهِيَ لِلَّذِي فَطَرَ السَّمَاوَاتِ وَالْأَرْضَ حَنِيفًا అనగా నేను భూమ్యాకాశములను పుట్టించిన వాని వైపు ఆకర్షింపబడుచు, నా శ్రద్ధను మళ్లించితినని తెలిపి أَسْلَمْتُ لِرَبِّ الْعَالَمِينَ అనగా నేను సర్వలోక నాథునికి విధేయుడనని ప్రకటించిరి. జీవితాంకిత మైదానములో ఇబ్రాహీమ్ కుమారుడు హజ్రత్ ఇస్మాయీల్ త్యాగము కూడ సాటిలేని త్యాగము. హజ్రత్ ఇబ్రాహీమ్ ఈ దృఢసంకల్ప కుమారుడు ఎగిరి దునికే వయస్సునకు చేరినప్పుడు తన వృద్ధ తండ్రి దైవస్వప్నమును బాహ్య రూపంలో పూర్తి చేయుటకు తన ప్రియమైన ప్రాణ త్యాగమును ఈ పదములలో సమర్పించిరి. يَا أَبَتِ افْعَلْ مَا تُؤْمَرُ سَتَجِدُنِي إِن شَاءَ اللَّهُ مِنَ الصَّابِرِينَ (అస్సాఫ్ఫాత్: 103) అనగా ఓ నా తండ్రి! నీకు ఆదేశించునట్లు చేయుము. అల్లాహ్ కోరినచో నీవు నన్ను నిశ్చయముగా సహనము వహించు వారిలో పొందెదవు.

ఈ ప్రత్యేక సందేశహరులలో ప్రథమ స్థానము మన ప్రియతమ నాయకులు విధేయతార్హులు ఖాతమున్నబియ్యీన్ హజ్రత్ అఖ్దస్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం కలిగియుండిరి. వారు దైవ మార్గములో జీవితాంకిత భావమును అత్యున్నత స్థాయికి చేర్చిరి. పవిత్ర ఖుర్‌ఆన్ వారి హృదయ భావాలను, ఆత్మ పిలుపును శాశ్వతముగా ఈ అక్షరములలో భద్రపరచెను. قُلْ إِنَّ صَلَاتِي وَنُسُكِي وَمَحْيَايَ وَمَمَاتِي لِلَّهِ رَبِّ الْعَالَمِينَ (అల్ అన్‌ఆమ్:163) అనగా నీవు ఇట్లనుము. నా ఆరాధన, నా బలిదానములు, నా జీవితము, నా మరణము సర్వలోకాల ప్రభువైన అల్లాహ్ కొరకే.

ఈ కాలములో దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఆధ్యాత్మిక సుపుత్రుడు, సంపూర్ణ దాసుడు, నిజమైన ప్రేమికుడు హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని అలైహిస్సలాం మరల జీవింపజేసి చూపిరి. తమ ప్రియమైన యజమాని అడుగుజాడలో నడుచుచు ఇస్లాం జీవితము కొరకు తమ ప్రాణము, ధనము, గౌరవము, తమ సర్వ శక్తులు, సామర్థ్యములు ఇట్లనుచు అంకితము చేసిరి. وقف راہ تو کنم گر جاں دہندم صد ہزار

అనగా ఒక లక్ష సార్లు నాకీ ప్రాణమివ్వబడినా ఈ మార్గములోనే అంకితము చేయుదును.

అంకితములో అనన్య శుభములు, అనంత లాభములు గలవు. అందుకే సందేశహరులు తమ దైవ కార్య పరిపూర్ణత పరంపరలో అంకితపు లాభములు, శుభములను తమ ఉనికి వరకే పరిమితము చేయక ప్రతి కాలములో 'అల్లాహ్ కొరకు నా సహాయకులెవరు' అని ప్రకటించి, విశ్వాసుల సమూహము దైవ ధర్మము కొరకు తమ జీవితములను అంకితము చేయవలెనని పిలుపునిచ్చిరి. విశ్వాసులలోని ఒక వర్గము సదా సందేశహరుని పిలుపును స్వీకరించి తమ జీవితములను సమర్పించిరి.

జీవితాంకిత ప్రేమికులలో సదుద్దేశముతో సమర్పించిన హజ్రత్ ఆదమ్ అలైహిస్సలాం కుమారుడి జీవితాంకిత మనోహర అంగీకారమును فَتُقُبِّلَ مِنْ أَحَدِهِمَا (అల్ మాయిదహ్:28) అనగా ఒకని బలి స్వీకరించబడెను అను ప్రేమ పూర్వక పదములలో పవిత్ర ఖుర్‌ఆన్ ప్రస్తావించెను. అనంతరం పవిత్ర తల్లి హజ్రత్ మర్యమ్ అలైహస్సలాం సంతానమును అంకితము చేయు ఉత్తేజమును పవిత్ర ఖుర్‌ఆన్ فَتَقَبَّلَهَا رَبُّهَا بِقَبُولٍ حَسَنٍ **(ఆలె ఇమ్రాన్:38)** అనగా ఆమె ప్రభువు ఆమెను ఉత్తమముగా స్వీకరించెను. అను పదములలో కొనియాడెను. ఇటువంటి అసాధారణ త్యాగ ఉదాహరణలున్నను మనము రసూలె అక్రమ్ సల్లల్లాహు అలైహి వసల్లం పవిత్ర కాలమును చూసినప్పుడు ప్రవక్త అనుచరులు ఈ విశ్వాసపు హక్కును ఎంత గొప్పగా నిర్వర్తించిరనగా సింహాసనాధీషుడైన అల్లాహ్ వారి గురించి رَّضِيَ اللَّهُ عَنْهُمْ وَرَضُوا عَنْهُ (అల్‌బయ్యినహ్:9) అనగా అల్లాహ్ వారితో రాజీ పడెను. వారు అతనితో రాజీ పడిరని సాక్ష్యమిచ్చినట్లు తెలియును.

అంకితపు కథ ఇక్కడితోనే ముగియదు. وَآخَرِينَ مِنْهُمْ భవిష్యవాణి ప్రకారము తన ప్రత్యేక దయానుగ్రహముతో అల్లాహ్ అహ్మదియ్య సంస్థ రూపంలో విశ్వాసుల ఒక సమూహమును సిద్ధము చేసెను. ప్రవక్త (సల్లం) అనుచరుల వలె మహా గొప్ప ఉదాహరణలను మరల నెలకొల్పుటయే కాక ప్రతి ఉదయించు దినము وَلَلْآخِرَةُ خَيْرٌ لَّكَ مِنَ الْأُولَىٰ (అజ్జుహా:5) అనగా నిశ్చయముగా పరలోకము నీ కొరకు ప్రతి మొదటి స్థితి కంటే ఉత్తమమైనది. ఆచరణాత్మక విశ్లేషణ అగుచు అంకిత మైదానములో جان دی دی ہوئی اُسی کی تھی حق تو یہ ہے کہ حق ادا نہ ہوا అతడే ప్రాణమిచ్చెను. కాని సరైన హక్కు చెల్లించలేదని ప్రకటించుచు ప్రాణ, ధనమే గాక అన్ని


### హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సత్యమునకు ఒక గొప్ప నిదర్శనము

وَلَوْ تَقَوَّلَ عَلَيْنَا بَعْضَ الْأَقَاوِيلِ۔ لَأَخَذْنَا مِنْهُ بِالْيَمِينِ۔ ثُمَّ لَقَطَعْنَا مِنْهُ الْوَتِينَ۔

అనగా కొన్ని విషయములను అతడు (ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం) మా వైపు అంటగట్టి యుండినచో మేము అతనిని తప్పక కుడి చేతితో బంధించువారము. తరువాత నిశ్చయముగా మేము అతని మెడనరమును కోసివేయువారము. (అల్‌హాఖ్ఖహ్:45-47)

అహ్మదియ్య జమాఅత్ స్థాపకులైన హజ్రత్ అఖ్దస్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని మసీహ్ మౌవూద్ మహ్దీ మహూద్ అలైహిస్సలాం ఇస్లాం సత్యము, ఆహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో తన ఆధ్యాత్మిక బంధము గురించి అనేక సార్లు అల్లాహ్ తఆలా ప్రమాణము చేయుచు "నేను అల్లాహ్ తఆలా తరపున అవతరించినాను" అని చెప్పినారు. ఇటువంటి ఎన్నో ఉపదేశములను సమకూర్చి ఒక పుస్తకము

"అల్లాహ్ ప్రమాణము"

పేరిట ప్రచురించబడినది. ఈ పుస్తకమును పొందుటకు ఆసక్తి గలవారు క్రింది చిరునామా/ఇ మెయిల్ ద్వారాసంప్రదించి ఉచితముగా పొందగలరు.

Postal Address: Muhammad Javed Ahmad, H.No. 3-4-772, Opp: C.C.Shroff Hospital, BARKATPURA, KACHIGUDA, 500 027.
Mobile:98663 58609,75693 58609, email: javidashu123@gmail.com

రకాల త్యాగములను దైవ మార్గములో సమర్పించుచు విశ్వసనీయతపు నూతన అధ్యాయమును లిఖించుచున్నారు.

وَذَالِكَ فَضْلُ اللهِ فَالْحَمْدُ لِلّٰهِ عَلٰى ذَالِكَ

శ్రోతలారా! హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను అల్లాహ్ ఇస్లాం పునరుజ్జీవము కొరకు, ఇస్లాం వ్యాప్తికి, ఇస్లాం విజయమునకు పంపెను. ఇస్లాం మూలమును ప్రపంచములో మరల స్థాపించుటకు తమ సంస్థను పదే పదే ఇట్లు ఉపదేశించిరి. ఇందుకు జీవితాంకిత మైదానములో మనము గొప్ప గొప్ప త్యాగములు సమర్పించుటను ఇస్లాం విజయము మనతో కోరును. ఇస్లాం విజయ ఆసక్తికర దృశ్యమును మనముందుంచుచు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లు ఉపదేశించిరి.

"సత్యము జయించును. గతములో వచ్చిన తాజాదనపు, కాంతివంతమైన రోజు ఇస్లాం కొరకు మరల వచ్చును. గతములో ఉదయించినట్లు ఆ సూర్యుడు సంపూర్ణముగా మరల ఉదయించును. కాని ఇప్పుడే కాదు. ప్రయత్నము, కష్టముతో మన కాలేయము రక్తసిక్తము కానిదే, దాని కొరకు సర్వ విశ్రాంతులను మనము పోగొట్టు కోనిదే, ఇస్లాం కొరకు సర్వ అవమానములను స్వీకరించనిదే ప్రత్యక్ష్యము కాకుండా ఆకాశము దానిని నిరోధించును. ఇస్లాం జీవించుటకు మనతో ఒక దానమును కోరుచున్నది. అదేమిటి ? ఈ మార్గములోనే మనము మరణించుట. ఈ మరణముపైనే ఇస్లాం జీవితము, ముస్లిముల జీవితము, అల్లాహ్ ఉనికి ప్రకాశము ఆధారపడి యున్నది. దీని పేరే మరో రకంగా ఇస్లాం అనబడును". (**ఫతహ్ ఇస్లాం - రూహానీ ఖజాయిన్ సంపుటి 3 పుట 10-11**)

శ్రోతలారా! ఇస్లాం కొరకు జీవితమును అంకితము చేయు కోరిక, ఉత్సాహము హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంకు యుండెను. జీవితమును అంకితము చేయుటలో అల్లాహ్ వారికి ప్రత్యేక ఉత్తేజము ప్రసాదించి యుండెను. దానిని వారిట్లు తెలిపిరి.

"స్వయాన నేను ఈ మార్గములో అనుభవము గలవాడిని. కేవలము అల్లాహ్ అనుగ్రహము, శుభముతో నేనీ అభిరుచి, సారస్యముతో ఎంతో ఆనందము పొందినాను. దైవ మార్గములో జీవితమును అంకితము చేయుటకు మరణించి మరల బ్రతికినచో, మరల మరణించి మరల బ్రతికినచో ప్రతి సారి నా ఉత్సాహము అభిరుచితో పెరుగుచూనే పోవును".

**(మల్ఫూజాత్ సంపుటి 1 పుట 370)**

ఏదో ఒక రూపంలో జీవితమును అంకితము చేయు వ్యవస్థ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం కాలము నుండే అహ్మదియ్యా సంస్థలో కొనసాగుచున్నది. ద్వితీయ ఖలీఫా హయాంలో ఇందులో ఒక క్రమ పద్ధతి ఏర్పడినది. ఈ పద్ధతిని నూతన వైభవముతో ఏర్పరచుచు హజ్రత్ ఖలీఫతుల్ మసీహుర్రాబె రహ్మహుల్లాహ్ అన్హు తమ దూరదృష్టితో భవిష్యత్తులో ఇస్లాం ప్రచార మైదానములో అవసరమగు అసాధారణ అవసరాలను గుర్తించుచు క్రీ.శ. 1987 లో 'వఖ్ఫె నౌ' (జీవితాంకిత) పథకమునకు బీజము వేసిరి. اَلْحَمْدُ لِلّٰهِ. నేడీ బీజము ఒక మహా వృక్షముగా ఎదిగినది. మొత్తము ప్రపంచము నుండి వేలాది సంఖ్యలో జీవితాంకితులు ఇస్లాం సేవకు కంకణం కట్టుకొన్నారు.

నేడు భూభాగంపై ఒక్క అహ్మదియ్యా సంఘములోనే తల్లులు హజ్రత్ మర్యమ్ ఆదర్శమును జీవింపజేయుచు జన్మించక ముందే తమ పిల్లలను దైవ మార్గములో సమర్పించుచున్నారు. కేవలము అహ్మదియ్యా సంస్థలోనే హజ్రత్ ఇబ్రాహీమ్ పద్ధతిలో తమ కుమారులకు శిక్షణ ఇచ్చే తండ్రులు ప్రసాదించబడిరి. బాలలు యవ్వనమునకు చేరుకోగానే హజ్రత్ ఇస్మాయిల్ వలె اِفْعَلْ مَا تُؤْمَرُ అనుచు ఇస్లాం సేవ కొరకు తమ జీవితమును ఒక దృఢ సంకల్పముతో అంకితము చేయుచున్నారు.

శ్రోతలారా! ధార్మిక విద్యను పొంది ప్రపంచమునకు మార్గదర్శనము చేయుటకు జీవితాంకిత విశ్వాసులలో ఒక వర్గమును ఏర్పాటు చేయవలెనని పవిత్ర ఖుర్ఆన్‌లో అల్లాహ్ ఇట్లు నుడివెను.

అనగా విశ్వాసులు మొత్తానికి మొత్తము కలిసికట్టుగా బయలు దేరుట అసాధ్యము. కనుక వారు ధర్మజ్ఞానము పొందుటకు, తన జాతి వారిని జాగరూకులుగా చేయుటకు ప్రతి వర్గము నుండి ఒక పక్షము బయలు దేరవలయును. వారు వారి వైపు తిరిగి వచ్చినప్పుడు బహుశః వారు నాశనము నుండి రక్షింపబడుదురేమో!.

పవిత్ర ఖుర్ఆన్ ఆదేశము మేరకు ధార్మిక విద్య, ఇస్లాం ప్రచారము కొరకు సమర్పితుల ఆధ్యాత్మిక సైన్యమును సిద్ధము చేయుటకు ఈ జీవితాంకితుల విద్యాభ్యాసం, వారి శిక్షణ కొరకు సయ్యద్నా హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం క్రీ.శ. 1906లో తాలీముల్ ఇస్లాం పాఠశాలలో "ధార్మిక విభాగము"ను ఏర్పాటు చేసిరి. అనంతరం అది 'మదర్స అహ్మదియ్య' పేరున ఖ్యాతి చెందినది. నేడు 'జామిఅ అహ్మదియ్య' పేరున ప్రపంచ వ్యాప్తముగా పేరు ప్రతిష్టలు పొందినది.

ఈ పవిత్ర విద్యాలయ స్థాపన ముఖ్య ఉద్దేశము, కారణమునకు గల నేపథ్య భయమును సయ్యద్నా హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లు వ్యక్త పరచిరి. వారిట్లనిరి.

"మన సంస్థలో గొప్ప వ్యక్తులు మరణించుచున్నారు. గొప్ప విధేయులైన మౌల్వీ అబ్దుల్ కరీమ్ గారు, మౌల్వీ బుర్హానుద్దీన్ గారు జీహ్లుమ్ మృతి చెందిరి. ఇటులనే ఇతర చాలా మౌల్వీలు మృతి చెందుచున్నారు. కాని విచారమేమనగా మృతి చెందుచున్న వారి ఉత్తరాధికారులు మాకు కనిపించడం లేదు".

**(తారీఖె అహ్మదియ్యత్ సంపుటి 2 పుట 412)**

గౌII శ్రోతలారా! ఇమాముజ్జమాన్ ద్వారా స్థాపించబడిన ఈ విద్యాలయపు ఒక ఆసక్తికరమైన దృశ్యమును చూచుటకు రండి! ఇది ఎంత గొప్ప స్థాయి గల విద్యాలయమో, విద్యార్థులు ఎంతటి గొప్ప ఆధ్యాత్మికత కలిగి, దైవ ప్రేమికులుగా యుండిరో తెలియును. హజ్రత్ హాఫిజ్ రౌషన్ అలి రజియల్లాహు అన్హు ఇట్లనిరి.

"ఒక సారి నేనింకా భుజంచలేదు. పాఠము కొరకు నిరీక్షించు చుండగా భోజన సమయము దాటి పోయెను. ఇంతలోనే మా హదీస్ పాఠము మొదలయ్యెను. నేను నా ఆకలిని లెక్క చేయక పాఠములో నిమగ్నమైపోతిని. పాఠము చదువుచున్న విద్యార్థి ధ్వనిని నేను స్పష్టముగా వినుచుంటిని. అంతా చూచుచుంటిని. ఒక్కసారిగా పాఠపు ధ్వని నెమ్మగించెను. నేను జాగరూకునిగా వున్నను నా చెవులు వినకుండా, నేత్రములు చూడకుండా అయిపోయినవి. ఈ స్థితిలో ఒకడు నెయ్యితో చేసిన రొట్టెలు, ఏంచిన మాంసముతో కూడిన, సర్వం సిద్ధం చేసిన భోజనము నా ముందు తీసుకొచ్చి పెట్టెను. నేను ఎంతో అభిరుచితో భుజించడం మొదలు పెట్టినాను. నేను పుష్టిగా భుజించిన తర్వాత ఈ స్థితి మారిపోయినది. అనంతరం నాకు పాఠపు ధ్వని వినిపించడం మొదలైనది. నేను భుజించినట్లు నా శరీరము బరువెక్కినట్లు భావించుచుంటిని. నిజముగా భోజనము చేసిన తార్వత కలిగే ఆనందము, తృప్తి నాకు కలిగెను. వాస్తవానికి నేనెక్కడికి పోలేదు, నేను భుజించుచున్నట్లు నన్నెవరు చూడలేదు".

**(కలామె అమీర్ పుట 50 31 అక్టోబర్ 1912)**

విద్యార్థి ఈ స్థితి ఉపాధ్యాయునికి కూడ తెలిసెను. కనుక హజ్రత్ మౌలానా నూరుద్దీన్ రజియల్లాహు అన్హు ఇట్లనిరి. "నా ఉపన్యాసము జరుగుచుండగా హాఫిజ్ రౌషన్ అలి ఆకాశ భోజనము ఆరగించెను. జాగారములోనే రొట్టెలు, కబాబ్ భుజించెను".

శ్రోతలారా! ఇమాముజ్జమాన్ ద్వారా స్థాపించబడిన ఈ విద్యా విభాగము 'జామిఅ అహ్మదియ్య' రూపంలో పవిత్ర ఖుర్ఆన్ ప్రస్తావించిన పవిత్ర వృక్షము వలె తన వేర్లను ప్రపంచములోని వివిధ దేశములలో గట్టిగా స్థాపించుకొనినది. దీని శాఖలు ఆకాశమునకు తాకుచున్నవి. దైవ వాగ్దానము మేరకు تُؤْتِيْ اُكُلَهَا كُلَّ حِيْنٍ بِاِذْنِ رَبِّهَا దీని తియ్యని ఫలములతో ప్రపంచము ప్రయోజనము పొందుచున్నది.

శ్రోతలారా! వృక్షము తన ఫలములతో గుర్తించబడును. ఈ జామిఅ నుండి విద్యాభ్యాసం పొందిన పండితులు ప్రపంచములో విప్లవం సృష్టించిరి. యూరప్, అమెరికా, ఆసియా, ద్వీపములలో ఏ భూభాగమును దైవ ఏకత్వ సందేశము అందించనిదే వదలలేదు. వర్తమాన ఖలీఫా దృఢ సహాయకులుగా నుండి ప్రచార, శిక్షణ మైదానములో విజయము, సఫలముతో కూడిన ప్రపంచములోని ఏ జాతిలో లభించని చరిత్ర సృష్టించుచున్నారు. ఈ విద్యాలయము శుభముతో అల్లాహ్ అహ్మదియ్య సంస్థకు విజయము పొందిన సైనికాధిపతుల రూపంలో ఖాలిదీన్‌లను

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9493113322
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: badartel001@gmail.com

REGISTERED WITH THE REGISTER OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817

Weekly **BADAR** Qadian బదర్ వార పత్రిక ఖాదియాన్

Distt: Gurdaspur (Pb.) INDIA Qadian - 143516

POSTAL REG NO GDP-38/2020-2022, Vol. 5. Thursday, 16 JUL 2020 Issue No. 29.

MANAGER
NAWAB AHMAD
Mobile. : +91 94170-20616
e-mail:managerbadrqnd@gmail.com
website:www.akhbarbadarqadian.in
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.500/- (Per Issue: 9/- ) (WEIGHT: 20-50, grms / issue)

అందించెను. వీరిని సైనికాధిపతులుగా సత్య శత్రువుల ముందు ప్రవేశపెట్టుచు వాగ్దత్త ఖలీఫతుల్ మసీహ్ హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు ఇట్లనిరి.

"హజ్రత్ ఖలీఫతుల్ అవ్వల్ ఖిలాఫత్ కాలములో దాడులు జరుగుచున్నప్పుడు గర్వపడకుము. మీ తలలను (నిదర్శనములతో) విరగ్గొట్టుటకు నా వద్ద ఖాలిద్లు వున్నారని హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ అవ్వల్ రజియల్లాహు అన్హు అనిరి. కాని అప్పుడు నేను తప్ప ఏ ఖాలిద్ లేకుండెను. కానిప్పుడు ఆ ఖాలిద్లు లేరని భావించకుము. ఇప్పుడు మన సంస్థలో అప్పటి కంటే ఎక్కువ ఖాలిద్లు వున్నారు. ఉదా॥ షంస్ గారున్నారు. మౌల్వీ అబుల్ అతా గారున్నారు. అబ్దుర్రహ్మాన్ ఖాదిమ్ గారున్నారు. వీరు శత్రువుల నోరు మూయించే సమాధానములు ఇవ్వగలరు. ఇన్షాఅల్లాహ్. ఇత్తురు కూడ. అల్లాహ్ వీరి కలము, వాక్యములో అధికాధికముగా శుభము కల్గించును".**(అల్‌ఫజల్ రబ్వా 15 మార్చి 1957)**

గౌ॥ శ్రోతలారా! వాస్తవానికి జీవితాంకితులు, వఖ్ఫె నౌ వారు ఖలీఫాకు గట్టి సహాయకులు. నిజమైన రీతిలో వర్తమాన ఖలీఫాయె వారి త్యాగములు దైవ సన్నిధిలో ఆమోదించబడుటకు మార్గదర్శనము చేయును. నాఢి హృదయమును అనుసరించునట్లు జీవితాంకితులు వర్తమాన ఖలీఫాకు సంపూర్ణ విధేయులుగా నుండవలెను.

జీవితాంకిత నిజమైన భావమును తెలుపుచు హజ్రత్ ఖలీఫతుల్ మసీహుర్రాబె రహ్మహుల్లాహ్ ఇట్లనిరి.

"وَأَرِنَا مَنَاسِكَنَا وَتُبْ عَلَيْنَآ" భావము జీవితాంకిముతో గట్టి సంబంధము గలది. అంకితము స్వీకరించబడిన తర్వాత ఈ దుఆ నేర్పించెను. నీవు మమ్ములను ఎన్నుకొనినందున మేము నీ కొరకు అంకితమైనాము. కనుక నీవు మమ్ములను సేవకు నియమించుము. ఈ ఈ త్యాగములు చేయమని, ఇవి ఇవి మీ త్యాగస్థానములు మాకు చెప్పుము. తర్వాత మాతో అలసత్వములగును, లోపములగును, నీ ఆదేశమును నీ కోరిక మేరకు పూర్తి చేయలేము. అప్పుడు మమ్ములను క్షమించవలెను. పొరపాట్ల నుండి పదే పదే మమ్ములను క్షమించుము".

**(ఖుత్బ ఈదుల్ అజ్‌హియ 5 ఆగస్టు 1987)**

శ్రోతలారా! అహ్మదియ్య సంస్థ ప్రపంచవ్యాప్త విజయములకు నిర్వచనమని ఈ ఐదవ ఖిలాఫత్ ఆరంభము నుండే సూచనలిచ్చుచున్నది. ధర్మమునకు ప్రపంచముపై ప్రాధాన్యతనిచ్చుట గురించి హుజూర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ 17 అక్టోబర్ 2014వ తేదీన సంస్థను ప్రత్యేకంగా సూచించుచు ఇట్లనిరి.

"ధర్మమునకు ప్రపంచముపై ప్రాధాన్యతనిచ్చుటతోనే బైఅత్ ఉద్దేశము పూర్తి అగును. దీని భావమును పొందుటకు ప్రపంచ పనులతో పాటు ధార్మిక విద్యను పొందడం, దానిని ఆచరించడం కూడ తప్పనిసరి. ...గొప్ప ఉద్దేశమును పొందుటకు ఆలోచనను కూడ గొప్పగా చేసుకోవలసిన అవసరమున్నది. స్వార్ధము కొరకు కాదు అల్లాహ్ ప్రీతిని పొందుటకు త్యాగము చేయవలెను. ఇస్లాం అందమైన సందేశమును ప్రపంచమునకు అందించు బాధ్యత మనకు అప్పగించబడినది. దీనిని మనము నిర్వర్తించవలెను".

హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ వఖ్ఫె నౌ వీరులు అత్యధికంగా, అధిక సంఖ్యలో జామిఅ అహ్మదియ్యలో ప్రవేశము పొంది ధార్మిక అవగాహన, చింతన పొంది దేవుని వైపు ఆహ్వానించు మైదానములో సేవలందించాలని అతి గొప్ప రీతిలో సూచనలిచ్చుచున్నారు. హుజూర్ ఇట్లనిరి.

"ప్రపంచములో ధర్మమును వ్యాపింపజేయుటకు ధార్మిక విద్య అవసరమని నేను మరల సూచించుచున్నాను. ధార్మిక విద్య బోధించు ఉద్దేశముతోనే స్థాపించబడిన సంస్థ ద్వారనే ఈ విద్య ఎక్కువ లభించును. అహ్మదియ్య సంస్థలో ఈ సంస్థ జామిఅ అహ్మదియ్య పేరున గుర్తింపు పొందినది. కనుక నూతన జీవితాంకితులు అధికముగా జామిఅ అహ్మదియ్యలో చేరవలెను."

మరల ఇట్లనిరి.

"జామిఅ అహ్మదియ్యలో ప్రవేశించే వారిలో జీవితాంకితులు అధికముగా యుండవలెను. మన ముందు మొత్తం ప్రపంచపు మైదానము యున్నది. ఆసియా, ఆఫ్రీకా, యూరప్, అమెరికా, ఆస్ట్రేలియా, ద్వీపములు, ప్రతి ప్రాంతమునకు మనము చేరవలెను. ప్రతి ప్రాంతము, ప్రతి ఉపఖండములోనే కాదు, ప్రతి దేశములోనే కాదు, ప్రతి నగరములోనే కాదు, ప్రతి పట్టణములో, గ్రామములో, ప్రపంచములోని ప్రతి వ్యక్తి వరకు ఇస్లాం అందమైన సందేశమును అందించవలసి యున్నది. ఈ కార్యమును కొందరు ప్రచారకులు నిర్వర్తించలేరు". **(ఖుత్బా జుమా 18 జనవరి 2013)**

హుజూర్ జీవితాంకితులు ధార్మిక విద్యను పొందవలెనని సూచించుచూనే మరో వైపు ఈ సంతానమును తీర్చిదిద్దవలసిన బాధ్యత గల తల్లిదండ్రులకు గొప్ప శిక్షణనిచ్చే సూచనలు కూడ ఇచ్చుచున్నారు. వారిట్లనిరి.

"ఈ జీవితాంకితులు తెలివి తేటల దశకు చేరినప్పుడు సంస్థ కార్యక్రములలో పాల్గొనునప్పుడు వారు తమను తాము ధార్మిక సేవ కొరకు మాత్రమే సమర్పించవలెనని ఒకే ఒక్క ఆలోచన వారి మెదడులో యుండవలెను. మీ జీవిత ఉద్దేశము ధార్మిక విద్య పొందడమేనని అధికముగా బాలల మెదడులో వేయవలెను. ధార్మిక విద్యాభ్యాసం కొరకు సంస్థ ధార్మిక సంస్థలలో ప్రవేశించుట అనివార్యమని బాలల మెదడులో ఆలోచన కలిగించవలెను. జామిఅ అహ్మదియ్యలో ప్రవేశించు వారి సంఖ్య అధికముగా యుండవలెను".

**(ఖుత్బా జుమా 18 జనవరి 2013, మస్జిద్ బైతుల్ ఫుతూహ్ లండన్)**

మరల హుజూర్ ఇట్లనిరి."అల్లాహ్ సంతానము శిక్షణ కొరకు ఇతర పద్ధతులను సృష్టించవచ్చును. కాని తల్లిదండ్రులే శిక్షణ ఇవ్వవలెనని అతడు చెప్పెను. వీరు ధర్మమునకు ఉపయోగపడుటకు తమ స్థితి ప్రకారము గొప్ప ఉద్దేశమును పొందుటకు వినియోగించుము. తమ పిల్లలు ధార్మిక పనులకు ఉపయోగపడే విధముగా శిక్షణనిచ్చుట అహ్మదీ తల్లిదండ్రుల అతి పెద్ద కర్తవ్యము. అప్పుడే ధర్మమునకు ప్రపంచముపై ప్రాధాన్యతనిచ్చు విషయము, ప్రతిజ్ఞ పూర్తి అగును."

## ఉపదేశము : హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం

**" మీరు నా ఈ మాటలను బహుశ ఎక్కడా విను భాగ్యము లేని ఒక వ్యక్తి వాగ్మూలాలుగా భావించి, ఆదర్శప్రాయముగా నిలుచునట్లుగా వాటిని ఆచరించుము......... ఒకవేళ మీరు ఇలా నడుచుకోలేక పోవుచున్నచో, ఆచరించలేక పోవుచున్నచో ఈ జమాఅత్‌లో చేరడం వెనుక ఉన్న మీ ఉద్ధేశం ఏమిటో నాకు తెల్పండి?. నేను చాటు మాటు మార్పును ఆశించడం లేదు. బహిర్గతమైన మార్పును ఆశిస్తున్నాను." (మల్ఫూజాత్ సంపుటి 1, పుట 125)**

**SUFI AHMAD** Jama'at Ahmadiyya Penugonda, Dist: West Godawari (Andhra Pradesh)

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz